జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 8 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అక్రమాలకు అడ్డుకట్ట

- గ్రామ పంచాయతీల్లో 'పన్ను' చెల్లింపులకు ప్రత్యేక పోర్టల్
- ఇకపై లెక్కలు పక్కాగా చూపాల్సిందే
- గ్రామ పంచాయతీ సుపరిపాలనకు పెద్దపీట వేసిన ఏపీ ప్రభుత్వం
- పన్ను చెల్లింపులకు స్వర్ణ పంచాయతీ పోర్టల్‌ను ప్రారంభించిన ప్రభుత్వం




**అమరావతి**

గ్రామ పంచాయతీల్లో సుపరిపాలనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గ్రామాభివృద్ధికి కీలకమైన పన్నులు రాబట్టడంపై దృష్టి పెట్టింది. పూర్తి పారదర్శకతకు ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. ఇందు కోసం కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ పోర్టల్‌ను ప్రారంభించింది. దీని ద్వారా ఆస్తి, కుళాయి, చెరువుల లీజు, భవనాలు, భూముల క్రమబద్ధీకరణ వంటి తదితర పన్నులన్నీ వంద శాతం ఈ విధానంలోనే కట్టాలని నిర్దేశించింది. ఆఫ్‌లైన్ పద్ధతిలో వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో నిధుల దుర్వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట పడనుంది. - మిగతా3లో



## ట్రావెల్ కష్టాలకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక రైళ్లు

- అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది.
- బాధిత ప్రయాణికులకు ఆదుకునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది.
- ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను చేర్చనుంది.
- ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. - మిగతా3లో

## విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్

- ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసు
- విమానాల రద్దుపై ఇండిగోకు డీజీసీఏ ఫైర్
- 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని డీజీసీఏ ఆదేశం
- కొత్త నిబంధనల అమలులో వైఫల్యమే కారణం
- డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం: ఇండిగో
- ఇటీవలి అంతరాయాల తర్వాత గాడిన పడుతున్న ఇండిగో సేవలు
- 75 శాతానికి చేరిన విమానాల సమయపాలన




## 32 ఏళ్ల తర్వాత.. షాంఘైలో కొత్త భవనంలోకి భారత కాన్సులేట్

- చైనా తూర్పు ప్రాంతంలో భారత్‌కు చెందిన అనేక వ్యాపార సంస్థలున్నాయి
- ఇక్కడి వారికి ఈ షాంఘై కాన్సులేట్ సేవలందించనుంది.
- 1992 నుంచి షాంఘై ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్‌లో ఈ కార్యాలయం కొనసాగుతోంది.





## వారిది వ్యూహాత్మక వివేకం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుంది
- ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకం
- ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది
- ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలి



## ఇండిగో సంక్షోభం.. రూ.610 కోట్లమేర రీఫండ్ పూర్తి

- ఆ సంస్థ దేశవ్యాప్తంగా 3,000 లగేజీలను డెలివరీ చేసింది
- విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయొద్దు

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

- మా కుటుంబానికి మీరు కొండంత బలం
- ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసులను గుండెల్లో పెట్టుకుంటామన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమన్న మంత్రి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య... రెడ్ బుక్ ప్రస్తావన
- ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తామన్న లోకేశ్
- స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందన్న మంత్రి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి
- డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్



**అమరావతి**

ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్‌లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు - మిగతా3లో



## కోటి కంటే ఎక్కువ సంతకాలే వచ్చాయి

- పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ' కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది
- అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది
- కోటి కన్నా ఎక్కువ సంతకాలు వచ్చాయి
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జనం స్పందించారు

## ఆ వార్తలన్నీ అబద్ధం.. స్పేస్‌ఎక్స్ నిధుల సమీకరణపై ఎలాన్ మస్క్ క్లారిటీ

- స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల నిధులు సేకరిస్తోందన్న వార్తలు అవాస్తవమన్న మస్క్
- తమకు నాసా సబ్సిడీలు ఇస్తోందనడం పూర్తిగా అబద్ధమని వెల్లడి.. కొన్నేళ్లుగా కంపెనీ లాభాల్లోనే ఉందని స్పష్టీకరణ
- తక్కువ ధరకే అత్యుత్తమ సేవలు అందించి నాసా కాంట్రాక్టులు గెలిచామన్న మస్క్
- ఉద్యోగులు, ఇన్వెస్టర్ల కోసమే స్టాక్ బైబ్యాక్ చేస్తున్నట్లు వెల్లడి



# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ, ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంత పెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు .

### ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేశ్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

### ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

### చంద్రబాబు దార్శనిక నాయకుడు

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

### వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేశ్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు, పవనన్న ఫొటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం.. సిద్ధం.. అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

### ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ, మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకు గాను 164 సీట్లు గెలిచి రికార్డ్ లు బద్దలు కొట్టాం. రాబోయే రోజుల్లో రికార్డ్ లు కూడా తిరిగి రాస్తాం. 8 ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఎవరూ ఊహించని విధంగా మీరు మమ్మల్ని గెలిపించారు. అందుకే కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది.

### స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వం, ఏపీలో చంద్రబాబు నాయకత్వం, మరో వైపు నాకు అన్న సమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది.

### 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

### జాబ్ క్రియేటర్స్ గా తయారు కావాలి

ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం, ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించి కూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్ గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్ గా మనం తయారుకావాల్సిన అవసరం ఉంది.

### చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు

రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్ లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్ లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్, డల్లాస్ టీడీపీ నాయకులతో పాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో వీఎంఆర్డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డులు

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో పర్యాటకుల కోసం వీఎంఆర్డీఏ ఒక కొత్త ప్లాన్ తీసుకొస్తోంది. 'ఇంటిగ్రేటెడ్ కార్డు' పేరుతో రాబోతున్న ఈ కార్డుతో తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. రోజువారీ సందర్శకులను, స్థానికులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్డును రూపొందిస్తున్నారు. త్వరలోనే అందుబాటులోకి రానున్న ఈ విధానం విశాఖ పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. విశాఖపట్నం లో పర్యాటకులను ఆకట్టుకోవడానికి, ఆదాయాన్ని పెంచడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. వీఎంఆర్డీఏ ఇంటిగ్రేటెడ్ కార్డు పేరుతో పర్యాటకుల కోసం కొత్త ప్లాన్ తీసుకురాబోతోంది. ఈ కార్డుతో నగరంలోని మ్యూజియంలు, పార్కులు వంటి తొమ్మిదికి పైగా పర్యాటక ప్రదేశాలను సందర్శించవచ్చు. ఒక రోజు నుంచి ఏడాది వరకు కాలపరిమితితో ఈ కార్డులను అందించాలని భావిస్తున్నారు. రోజూ నడకకు వెళ్లేవారు, తరచుగా పార్కులకు వచ్చేవారిని దృష్టిలో ఉంచుకొని వీటిని సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. సభ్యత్వం ఆధారంగా ఉచిత ప్రవేశం కల్పించడంతో పాటు, క్యూఆర్ కోడ్, పాస్ విధానంలో దీన్ని అమలు చేస్తారు. ఈ కార్డు ద్వారా విశాఖ పర్యాటకం గురించి కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డుతో విశాఖపట్నంలో పర్యాటక అనుభవాన్ని మరింత మెరుగుపరచాలని వీఎంఆర్డీఏ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్డును కొనుగోలు చేసినవారు, నగరంలోని వివిధ ఆకర్షణలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. ముఖ్యంగా, స్థానికంగా నివసించేవారు, రోజూ పార్కులకు వెళ్లేవారు ఈ సభ్యత్వ కార్డుల ద్వారా ప్రయోజనం పొందుతారు. ఈ కార్డుల అమలులో భాగంగా, క్యూఆర్ కోడ్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. దీనివల్ల ప్రవేశ ప్రక్రియ వేగవంతం అవుతుంది. అలాగే, ఈ కార్డులపైనే విశాఖపట్నం పర్యాటక విశేషాలను ప్రచారం చేయడం ద్వారా, మరిన్ని సందర్శనలను



ప్రోత్సహించాలని యోచిస్తున్నారు. ఈ కొత్త విధానం ద్వారా వీఎంఆర్డీఏ ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు విశాఖపట్నంలో పర్యాటకులు ప్రతి పర్యాటక ప్రదేశానికి విడివిడిగా టికెట్లు కొనుగోలు చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, ఖర్చు కూడా పెరిగిపోయేది. అయితే, ఇకపై ఈ సమస్య ఉండదు. వీఎంఆర్డీఏ ఈ ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెట్టబోతోంది. ఈ కార్డుతో పర్యాటకులు అన్ని పర్యాటక ప్రదేశాలను సులభంగా, తక్కువ ఖర్చుతో సందర్శించవచ్చు. సాధారణంగా, ఒక పెద్దవారు అన్ని పర్యాటక ప్రదేశాలను సందర్శించాలంటే టికెట్ల కోసం రూ.485 ఖర్చు చేయాల్సి వస్తుంది. అదే పిల్లలకైతే రూ.250 అవుతుంది. కానీ, ఈ కొత్త ఇంటిగ్రేటెడ్ కార్డును తీసుకుంటే, పెద్దలు కేవలం రూ.250 నుండి రూ.300 మధ్యలోనే అన్ని ప్రదేశాలను చూడగలుగుతారు. ఈ కొత్త విధానం అమలులోకి రావడానికి మరో రెండు నెలల సమయం పట్టనుంది. దీనికోసం ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా, ప్రతి పర్యాటక ప్రదేశంలో టికెట్ల కోసం నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా, ఈ కార్డుతో పర్యాటకులు తమకు నచ్చిన కొన్ని ప్రదేశాలను కూడా ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఈ ఇంటిగ్రేటెడ్ కార్డులో క్యూఆర్ కోడ్ సౌకర్యం కూడా ఉంటుంది. దీని సహాయంతో, ఎవరు ఎన్నిసార్లు ఏ ప్రదేశాన్ని సందర్శించారనే వివరాలను కూడా సులభంగా తెలుసుకోవచ్చు. ఇది పర్యాటకుల సంఖ్యను అంచనా వేయడానికి, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి చాలా బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు. ఈ కొత్త విధానం విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊపునిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

-మొదటిపేజీ తరువాయి

మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

## అక్రమాలకు అడ్డుకట్ట:

-మొదటిపేజీ తరువాయి

పెరగనున్న ఆదాయం: గ్రామాల్లో వివిధ రాజకీయ కారణాలతో చాలా నిర్మాణాలకు పన్నులు వసూలు చేయడం లేదు. పన్ను లెక్కలకు అవి ఎక్కడం లేదు. సరాసరి లెక్కల్లో తేలిన వాటితో సరిపోల్చితే ప్రస్తుతం ఉన్న అసెస్మెంట్లు చాలా తక్కువగా ఉన్నాయని గుర్తించారు. దీన్ని సరిదిద్దేందుకు సచివాలయాల వారీగా ఇటీవల ప్రతి నిర్మాణం కొలతను తీసుకొని యాప్‌లో అధికారులు నిక్షిప్తం చేశారు. కొలతల ఆధారంగా పన్నులు విధించాలని అధికారులు సూచించారు.

అదే విధంగా పాత పద్ధతికి పూర్తిగా ముగింపు పలకడంతో ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నారు. ఇకపై బకాయిల నోటీసులు సైతం వాట్సాప్, సంక్షిప్త సమాచారం రూపంలో యజమానులకు చేరవేస్తారు. అందులో ఉండే క్యూఆర్ కోడ్, యూపీఐ ఐడీ ద్వారా చెల్లింపులు చేయవచ్చు.

ఆన్‌లైన్ చెల్లింపులు పక్కాగా అమలు: పంచాయతీల్లో ఆన్‌లైన్ చెల్లింపులు పక్కాగా అమలు చేయాలని చెప్పామని వైఎస్సార్ కడప జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ అన్నారు. డిజిటల్ పేమెంట్ రూపంలోనే ఇక నుంచి పన్ను వసూళ్ల ప్రక్రియ సాగుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నరు. ఈ నిధులు నేరుగా ఖాతాలకే జమవుతాయి. ఎక్కడా అక్రమాలకు తావుండదని స్పష్టం చేశారు. యజమానులకు ముందుగానే అవగాహన కల్గించాలి. నిబంధనలు ఉల్లంఘించినా, రసీదులు ఇచ్చి నగదు తీసుకొన్నా డిప్యూటీ ఎంపీడీవో, ఈవోలు, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని తె?ల్చిచెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 13,344 గ్రామ పంచాయతీలున్నాయి. మారుమూల పల్లెల్లో నివాస గృహాలు, ఇతర కట్టడాలకు సంబంధించి పన్నులు, తాగునీటి పన్ను చెల్లింపుల నిర్వహణ గతంలో సరిగా జరిగేవి కాదు. ప్రజలు చెల్లించిన పన్నులకు సరైన లెక్కలు ఉండవు. అక్రమార్కులు కన్నేసి అందినకాడికి దోచేసిన ఘటనలూ ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని సరిదిద్దేందుకు చర్యలు చేపట్టింది. అదే విధంగా వసూళ్లు, ఖర్చులకు సంబంధించి ప్రతి పైసా పారదర్శకంగా ఉండేలా స్వర్ణ పంచాయతీ విధానాన్ని తీసుకొచ్చింది. పంచాయతీలకు వచ్చేటటువంటి పన్నులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులను పక్కదారి పట్టకుండా చూడటమే స్వర్ణ పంచాయతీ యాప్ ప్రధాన ఉద్దేశం. జమా ఖర్చుల్లో పొరపాట్లు జరక్కుండా, దోపిడీ జరగకుండా అడ్డుకట్ట వేయటంలో ఈ విధానం ఎంతగానో ఉపయోగపడనుంది.

## కోటి కంటే ఎక్కువ సంతకాలే వచ్చాయి

తాడేపల్లి : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి జనం నుంచి అనూహ్య స్పందన వచ్చిందని పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం, డిసెంబర్ 7వ తేదీ) ఎమ్మెల్సీలు, పార్లమెంట్ కో ఆర్డినేటర్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్లు, పీఏసీ, సీఈసీ, ఎస్ఈసీ మెంబర్లతో సజ్జల టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది. అన్ని వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కోటి కన్నా ఎక్కువ సంతకాలు వచ్చాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జనం స్పందించారు. కోటి సంతకాల ప్రతులను10వ తేదీన జిల్లా కేంద్రాలకు పంపాలి. జిల్లా స్థాయి కార్యక్రమం 13న కాకుండా 15న నిర్వహించాలి. 17న వైఎస్ జగన్ సహా ముఖ్య నేతలు.. గవర్నర్‌ను కలుస్తారు.' అని పేర్కొన్నారు.

గత కొన్ని రోజులుగా సజ్జల రామకృష్ణారెడ్డి.. కోటి సంతకాల సేకరణ అంశానికి సంబంధించి వరుసగా జూమ్ మీటింగ్‌లు, టెలీ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ పార్టీ నేతలతో సమావేశమవుతున్నారు. ఈ మేరకు నేతలను నుంచి కోటి సంతకాల సేకరణకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో పార్టీ నేతలకు పలు సలహాలు ఇస్తున్నారు సజ్జల.

## టీడీపీ వశమైన మండలి

**విజయవాడ :** ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ కూటమి పావులు కదుపుతోంది. ఇటువంటి సమయంలో శాసనమండలిలో ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం వైపు శాసనమండలి చైర్మన్ మొగ్గు చూపుతున్నారు. ఏడాది కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాలు ఆమోదానికి నోచుకోలేదు. దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి చైర్మన్. ఆ రాజీనామాలు ఆమోదిస్తే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గుతుంది. మరికొందరు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయించి శాసనమండలిని తమ వైపు తిప్పుకోనుంది కూటమి ప్రభుత్వం. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరింత డ్యామేజ్ జరుగుతుంది. ఇన్ని రోజులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదించక పోవడానికి అదే కారణం. కోర్టు జోక్యంతో ఇప్పుడు ఓ అయిదుగురు రాజీనామాలకు చైర్మన్ ఆమోదం తెలిపారు. అయితే జాకీయాఖానం రాజీనామాతో పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఉపసహరించుకున్నారు. ఎందుకంటే ఆమెకు మరో ఆరు నెలల మాత్రమే పదవీకాలం ఉంది. ఆమె రాజీనామా చేసిన ఉప ఎన్నిక రాదట. శాసనమండలి ద్వారా రాజకీయాలను చేయాలనుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఆ పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైన నాటికి శాసనమండలిలో ఆ పార్టీకి ఉన్న బలం 38 మంది ఎమ్మెల్సీలు. కానీ ఈ 18 నెలల కాలంలో ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు పదవీ విరమణ చేశారు. దీంతో వైసిపి బలం 32 కు చేరుకుంది. అయితే తాజాగా ఈ ఐదుగురు ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదంతో ఆ సంఖ్య 27కు చేరుకొనుంది. అయితే ఇదే అదునుగా మరో నాలుగురు ఐదుగురు ఎమ్మెల్సీలతో రాజీనామా చేయిస్తే.. కూటమి బలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే అధిగమిస్తుంది. ఆ మరు క్షణం మాత్రం శాసనమండలి కూటమి వశం అవుతుందిశాసనమండలి చైర్మన్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోసేన్ రాజు ఉన్నారు. ఆయన పదవీకాలం 2028 చివరి వరకు ఉంది. అప్పై శాసనమండలి లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. ఆ బలం చెక్కుచెదరకూడదని వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించలేదు మోసేన్ రాజు. ఆయన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేత. అయితే కూటమికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెక్ పెట్టేందుకు శాసనమండలి నివేదికగా చేసుకుంది. అందుకే శాసనమండలి పై ఫుల్ ఫోకస్ పెట్టింది కూటమి. ఈ ఐదుగురు రాజీనామాను అధికారికంగా ఆమోదించిన మరుక్షణం మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేసే అవకాశం ఉంది. వారి రాజీనామాలను సైతం ఆమోదిస్తే శాసనమండలిని చేజిక్కించుకోనుంది తెలుగుదేశం కూటమి. అయితే మున్ముందు రాజకీయ పరిణామాలు మరింత ముదిరే అవకాశాలు మాత్రం ఉన్నాయి.

## శాసించే స్థాయికి ఎదిగేందుకు ప్లాన్

గుంటూరు : జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కూటమి ప్రభుత్వంలో పదవులను యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఆయన ఉన్నట్లు కనపడుతుంది. ఈసారి గతం కంటే ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సన్నద్ధమవుతున్నారు. అందుకే వరసగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. తనకున్న ఇమేజ్ తో పాటు పార్టీ బలగాన్ని కూడా పెంచుకుంటే నియోజకవర్గాలను వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో తీసుకుని ప్రభుత్వంలో బలంగా మారేందుకు పవన్ ప్రయత్నిస్తున్నారని ఆయన వ్యవహారశైలితో కనపడుతుంది. మౌనంగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉప ముఖ్యమంత్రిగా జిల్లాలతో పాటు జనసేనకు పట్టున్న ప్రాంతాల్లో ఈసారి

# స్క్రాబ్ టైఫస్ గురించి సమగ్ర అవగాహన

**– మండల వైద్యాధికారి షేక్ రోషిణి**





**దువ్వూరు, డిసెంబరు07 ( ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని ప్రజల కోసం అవగాహన సూచనలు మండల వైద్యాధికారి షేక్ రోషిణి ఒక ప్రకటన లో తెలియజేసారు.

స్క్రాబ్ టైఫస్ అంటే ఏమిటి?:
స్క్రాబ్ టైఫస్ అనేది ఒక చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా పొలాలు, గడ్డి, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుంది. కాటు వేసిన చోట నల్ల మచ్చ (ఎస్కార్) ఏర్పడుతుంది మరియు తీవ్రమైన జ్వరం వస్తుంది.

ప్రధాన లక్షణాలు :
5 రోజులకంటే ఎక్కువ జ్వరం
శరీరంపై నల్ల మచ్చ/ఎస్కార్
తలనొప్పి, శరీర నొప్పులు
శ్వాసలో ఇబ్బంది, బలహీనత

ఎలా నిర్ధారిస్తారు? :
రక్త పరీక్ష (IgM ELISA).చికిత్స డాక్టర్ ఇచ్చే డాక్సీసైక్లిన్ లేదా అజిథ్రోమైసిన్ మందులతో పూర్తిగా నయం అవుతుంది.జ్వరం ఎక్కువ రోజులు ఉన్నవారు తక్షణం వైద్యుని సంప్రదించాలి.

ఎలా నివారించాలి?:
సాధారణ ప్రజల కోసం సూచనలు
1. పొలాలు లేదా గడ్డి ప్రాంతాలకు వెళ్లేప్పుడు పూర్తి చేతుల షర్టులు, పూర్తి ప్యాంట్, మూసివున్న బూట్లు ధరించాలి
2. చిగ్గర్ కాట్లను నివారించడానికి DMP, Benzyl Benzoate, DEET ఉన్న రిపెలెంట్లు చర్మంపై/బట్టలపై ఉపయోగించాలి
3. నేలపై కూర్చోవడం/వాలడం అవసరైతే గుడ్డ/పరుపు ఉపయోగించాలి
4. చుట్టుపక్కల గడ్డి, పొదలు తొలగించాలి
5. మైట్ నివాసాలను తగ్గించడానికి కీటకనాశకాలు ఉపయోగించాలి
6. ఇళ్ల చుట్టూ శుభ్రత, ఎలుకలను నియంత్రించాలి (ఎలుకలు మైట్‌కు వాహకాలు)

స్క్రాబ్ టైఫస్ మానవుల మధ్య పాకదు చిగ్గర్ కాటు ద్వారానే వస్తుంది.మండల ప్రభుత్వ వైద్యాధికారులు సూచనలు అందజేశారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పోలీసుల విస్తృత దాడులు.

**గంజాయి, మత్తు మాత్రల అక్రమ విక్రయాలపై దాడులు..23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం, 9 మంది అరెస్టు**

**మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై 6527 కేసులు నమోదు, రూ.16,16,515 జరిమానాలి**

**చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ హెచ్చరిక**

**నవంబర్ నెలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన దాడుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్.పి.**




**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ హెచ్చరించారు. జిల్లాలో నవంబర్ నెలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడుల వివరాలను జిల్లా ఎస్.పి వివరించారు. గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు. గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించి 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం చేసుకుని 9 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగంపై జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో పహారా కాస్తున్నట్టు తెలియజేశారు. కడప నగరం తో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని పాడుబడ్డ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించేందుకు అవకాశం ఉన్న 180 ప్రదేశాలను( హాట్ స్పాట్స్) గుర్తించి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ఈగల్, నార్కోటిక్ కంట్రోల్ సెల్, పోలీసు అధికారులు సంయుక్తంగా నిఘా ఉంచుతూ దాడులు చేస్తున్నారు. స్కూల్స్, కళాశాలలో 11 విద్యా సంస్థల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నివారణ..నిఘా.. నియంత్రణ అనే లక్ష్యంతో చర్యలు చేపట్టారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు లేదా గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు. క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు చేస్తున్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి రూ.16,84,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది. జూదమాడుతున్న మొత్తం 222 మందిని అరెస్టు చేసి రూ. 5,93,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.పి తెలిపారు. మట్కా నిర్వాహకులపై దాడులు చేసి మొత్తం 19 మందిని అరెస్టు చేసి రూ. 64,520 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందేలు ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి రూ. 6,500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లు, చెడు నడత కలవారు, అనుమానితులు, పాత కేసుల్లో ఉన్నవారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లలో 580 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది మైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్:లి జిల్లాలోని 5 సబ్ డివిజన్లలో నవంబర్ నెలలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది పిల్లలు, వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. మరోసారి మైనర్లకు వాహనాలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు, జరిమానా విధింపులు విధిస్తున్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు నమోదు చేసి రూ.93,585 జరిమానా విధించడం జరిగింది. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లను తీసివేసి అధిక శబ్దాలు చేస్తూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలకు చెందిన 100 కు పైగా సైలెన్సర్లను రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేశారు.

బహిరంగ మద్యపానం పై దాడులు: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 354 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 149 మందిపై కేసులు నమోదు చేశారు. మోటార్ వాహన చట్టం (ఎం.వి యాక్ట్) ఉల్లంఘించిన వాహనదారులకు 6527 కేసులు నమోదు చేసి రూ.16,16,515 జరిమానా విధించడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఆ నలుగురు..ద్రోణచలం సేవా సమితి



**డోన్ ప్రజాజ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా డోన్ పట్టణ రైల్వే 3వ నెంబర్ ప్లాట్ఫార్మ్ వద్ద ఒక అనాధ యాచకుడు చనిపోయాడు తన దగ్గర ఎటువంటి ఆధార్ కార్డు గాని తనకు సంబంధించిన గుర్తింపు పేపర్లు గాని లేనందు వలన తను ఒక అనాధ యాచకుడు అని గుర్తించి మృతదేహానికి అంత్యక్రియలు చేయమని రైల్వే జిఆర్పీ పోలీసు వారు ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఈ పుణ్య కార్యక్రమమునకు అయిన ఖర్చు మొత్తం డోన్ వై.సి.పి నాయకుడు మల్యాల శ్రీనివాస రెడ్డి భరించారు. ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా,గురుస్వామి,మరియు డోన్ రైల్వే జిఆర్పీ కానిస్టేబుల్ తాహెర్ అహమ్మద్, గంగాధర్ లు పాల్గొన్నారు. ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో ఇది 124 వ అనాధ అంత్యక్రియ!!ద్రోణాచలం సేవాసమితి ఆధ్వర్యంలో 125వ ఆత్మబంధు అంత్యక్రియ నంద్యాల జిల్లా డోన్ పట్టణ సమీపంలో అబ్బిరెడ్డి పల్లె చెరువు దగ్గర ఒక అనాధ యాచకుడు రెండు రోజుల క్రితం చనిపోయాడు తన దగ్గర ఎటువంటి ఆధార్ కార్డు గాని తనకు సంబంధించిన గుర్తింపు పేపర్లు గాని లేనందువలన తను ఒక అనాధ యాచకుడు అని గుర్తించి మృతదేహానికి అంత్యక్రియలు చేయమని డోన్ టౌన్ పోలీసు వారు ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి గురించి టౌన్ సి.ఐ ఇంతియాజ్ కి తెలిపి చనిపోయిన యాచకుడికి హిందూ సాంప్రదాయ పద్ధతిలో డోన్ హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ఈ పుణ్య కార్యక్రమమునకు అయిన ఖర్చు మొత్తం పొద్దుటూరు కు చెందిన కీర్తిశేషులు వై నారాయణరెడ్డి కుమారుడు చరణ్ తేజ్ రెడ్డి భరించారు. ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా,గురుస్వామి,మరియు డోన్ టౌన్ కానిస్టేబుల్ సునీల్,రామలక్ష్మణ్ లు పాల్గొన్నారు ద్రోణాచలం సేవా సమితి ఆధ్వర్యంలో ఇది 125 వ అనాధ అంత్యక్రియ!!



# అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు



**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పట్టణ నడిబొడ్డున సాక్షాత్తు అగస్త్య మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదివారం ఈ కార్యక్రమములో ఆలయ ఈ.ఓ. సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమాలు అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అంశంపై జాతీయ సదస్సు



**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల, యోగివేమన యూనివర్సిటిలో "సెక్యూరిటీ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లర్నింగ్ మోడల్స్" అనే అంశంపై పి.యమ్. ఉషా ఫండ్స్, సరూకారంతో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎన్.టి టి వరంగల్ ప్రొఫెసర్ సురేష్ బాబు, ప్రొఫెసప్ పాల్ రిసోర్స్ హస్సన్ గా హాజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ విజన్, , సెక్యూరిటి అంశాలపైన విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగరాజు కన్వీనర్గా వ్యవహరించారు. సదస్సులో సదస్సులో భాగంగా ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ప్రొఫెసర్ జి.జయచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ ఏఐ మాయు మెషిన్స్ గురించి తెలిపారు. వైసే ప్రిన్సిపల్ ఆచార్య కె.వి.రమణయ్య ప్రసంగిస్తూ ఇటువంటి సదస్సులకు వల్ల విద్యార్థిని విద్యార్థులకు సరికొత్త ఆవిష్కరణలకు అవకాశం అభిస్తుందని తెలిపారు. కన్వీనర్ ఆచార్య. నాగరాజు ప్రసంగిస్తూ సదస్సు యొక్క విశిష్ఠతను వివరించారు. ఈ కార్యక్రమానికి కో ఆర్డినేటర్లుగా సంయుక్తాచార్యులు ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్. కిరణ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటూ, కళాశాల అధ్యాపకులు, విభాగ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విభాగానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల ఆడహాక్ కమిటీ ఎన్నిక

**కార్మికులు పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవాలి**



**గుంతకల్లు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** గార్లదిన్నె గ్రామంలో డ్యాం రోడ్ లో ఆటో స్టాండ్ నందు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి వహించినారు. సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడు తూ ఆటో కార్మికులందరూ ఐక్యంగా నిలబడి సంక్షేమ పథకాలను సాధించుకోవాలని మోటార్ రవాణా రంగాన్ని , కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తున్న జీవో నెంబర్ 21ని ప్రభుత్వం రద్దు చేసే విధంగా పోరాడుతూ ఆటో కార్మికులం దరూ క్రమశిక్షణగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ ఆటో లను నడపాలని తెలుపుతూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు,సౌకర్యాలను నిర్వీ ర్యం చేసి కార్పొరేట్ కంపెనీల కు పెట్టుబడిదారులకు అను కూలంగా కార్మిక లేబర్ కోడ్ లను తీసుకొని రావడం జరిగినది.లేబర్ కోడ్ లను రద్దు చేసేందుకు జరిగే పోరా టాలలో ఆటో కార్మికులందరూ భాగస్వాములు కావాలని తెలపడం జరిగినది.

ఆటో కార్మికుల ఆడహాక్ కమిటీ 9 మందితో ఎన్నిక కన్వీనర్ నాగరాజు,కోకన్వీ నర్లు రమణారెడ్డి,నారాయణ స్వామి,సభ్యులు నాగేంద్ర, ఆది,రహమతుల్లా,పుల్లయ్య ఎందుకయ్యారు.ఈ కార్యక్ర మంలో ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు దావీద్, నాగరాజు, నర్సప్ప, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివయ్య, ముత్యాలు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## వైస్సార్ కాంగ్రెస్ పార్టీ 19వ వార్డ్ నాయకుల ఆధ్వర్యంలో కోటి సంతకాలు సేకరణ



**గుంతకల్లు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సత్యనారాయణ పేట 19వ వార్డ్ వికలాంగుల సంఘ%శీ% నియోజకవర్గం అధ్యక్షులు కనకరాజు మరియు ప్రచారం విభాగం నియోజకవర్గం అధ్యక్షులు విష్ణు ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా వర్డ్ ప్రజలతో సంతకాలు చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు ఎం డి ఆర్. ఖలీల్,యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షు లు అబ్దుల్ బాసిత్,క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఆనంద్,పార్టీ పట్టణ కార్యదర్శి సి.శివ,ఐటీ వింగ్ పట్టణ అధ్యక్షులు దాదా ఖాలందర్, వికంగుల సంఘ%శీ% పట్టణ అధ్యక్షులు జీలన్, వికలాంగుల సంఘ%శీ% సహాయ కార్యదర్శి సుదర్శన్ మరియు వర్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## శివపురం వెంకటేశ్వర్లు (సూరత్ కుటుంబ సౌజన్యంతో) నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో ఆదివారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి దొంతు మురళీకృష్ణ టీచర్ల ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు, విద్యార్థి అనాధ శరణాలయం లోని అనాధ విద్యార్థిని విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వారి ఆరోగ్యాన్ని కాంక్షించి నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు 30 విద్యార్థి అనాధ శరణాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు 20 దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిటి హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ ట్రెజరర్ దొంతు బాలాజీ రోటరీ ఐ హాస్పిటల్ ట్రెజరర్ టీ బాల సూర్యరావు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు కొవ్వూరు అశోక్ రెడ్డి బీసీ సమాఖ్య సభ్యులు రమేష్ రాజు అమర్నాథ్ మెడికల్స్ అధినేత ఎం గోపాలకృష్ణ నైట్ షెల్టర్ నిర్వాహకులు దేవదాసు సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రాఘవ చంద్రబాబు మణికంఠ కార్తికేయ విద్యార్థి అనాధ శరణాలయం నిర్వాహకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి మేడం ప్రశాంతి నిరుపేదలు మరియు అనాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలో గెలుపొందిన డోన్ విద్యార్థులు



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** కర్నూల్ పట్టణంలోని బి క్యాంపు నందు గల టీజీ వెంకటేష్ కళ్యాణ మండపంలో జరిగిన సౌత్ ఇండియ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో డోన్ పట్టణానికి చెందిన రామ్స్ స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు కుమిటీ విభాగం లో సాత్వి రెడ్డి, తన్వి రెడ్డి, మనోజ్ఞ బంగారు పతకము, చక్రధర్, సూర్య తేజ సిల్వర్ పతకాలు, కట విభాగంలో మనోజ్ఞ, సాత్విరెడ్డి, తన్విరెడ్డ్, అబ్దుల్ సిల్వర్ పతకాలు, సాజిదా జర్రీన్,రితిక్, అశ్వర్డ్, విహాస్, విశ్వదీప్ రెడ్ట్, రజత పతకాలు సాధించారాని కరాటే మాస్టర్ తెలిపారు వీరిని కార్యక్రమ ముఖ్య అతిదులు, కరాటేమాస్టర్స్ పతకాలు, ప్రశంసపత్రాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## 13 వ వార్డ్ నందు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**గుంతకల్లు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామి రెడ్డి ఆదేశాల మేరకు 13 వ వార్డ్ నందు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మేధావుల సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి మరియు 13వ వార్డ్ వైకాపా నాయకులు ఆధ్వర్యంలో వార్డు నందు ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి మరియు 14వ వార్డ్ నాయకుడు మద్దికేర ప్రతాప్, మరియు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నిజాయితీ కి మారుపేరు క్రిష్ణారెడ్డి.



**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పొద్దుటూరు కోర్టు నందు సీనియర్ న్యాయవాదిగా సేవలందించిన స్వర్గీయ ఎస్. క్రిష్ణారెడ్డి సేవలకు గుర్తుగా కోర్టు లోని బార్ అసోసియేషన్ లో ఆయన చిత్ర పటం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి నీతిగా, నిజాయితీగా 64 సంవత్సరాలు న్యాయవాదిగా సేవలందించడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. సీనియర్ న్యాయవాది మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణారెడ్డి క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు సలహాలు ఇచ్చి వారిని ప్రోత్సహించారని చెప్పారు. అలాగే ఆయన మనవడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చిన్న చిన్న విషయాలలో సైతం సమయ పాలనను ఖచ్చితంగా పాటించేవారని, క్రీడల పట్ల ఆసక్తి కలిగి, ఇతరులకు సహాయం చేయడంలో ముందుండే వారని చెప్పారు. ఆయన నేర్పిన క్రమశిక్షణ వల్ల ఈ రోజు మేము మంచి స్థాయికి రాగలిగామని చెప్పారు. అలాగే చిత్ర పటం ఆవిష్కరణ చేసినందుకు బార్ అసోసియేషన్ కు కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు చెప్పారు. ఇదే కార్యక్రమంలో మరో సీనియర్ న్యాయవాది గంగిరెడ్డి చిత్ర పటం ఆవిష్కరణ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయ మూర్తులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. రామ చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్ సుం దర్ రెడ్డి, ఇ.వి.సుధాకర్ రెడ్డి ,ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది.

## నీటి సంపులో పడి ఇద్దరు కూలీల మృతి..

### విషాద సంద్రంలో మునిగిన పాల వెంకటాపురం గ్రామం...



**కళ్యాణదుర్గం ఇంచార్జ్ మంజునాథ బ్రహ్మసముద్రం డిసెంబర్ : 7( ప్రజా జ్యోతి) :** బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఉదయం మామిడి తోటలో జరిగిన విషాదం అక్కడి గ్రామస్తులను, కూలీలను తీవ్ర విషాదంలో ముంచేసింది. కూలీ పనికి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు పొరపాటున నీటి సంపులో పడి మృతి చెందడం విషాదాన్ని నింపింది. కళ్యాణదుర్గానికి చెందిన తలారి వెంకటేష్ కుటుంబం జీవనం సాగించేది కూలీ పనులపైనే. పాలవెంకటాపురం గ్రామంలో రైతు అమర శేషు అనే రైతు మామిడి తోటను కౌలుకు తీసుకున్నారు. ఆదివారం ఉదయం తోటలో మందు పిచికారి పనికి వెళ్లిన తలారి వెంకటేష్ కుమారులు తలారి నాగేంద్ర (35), తలారి చరణ్ (26) రోజువారీ కూలీకి వెళ్ళి ఇంటి భారాన్ని పంచుకునే యువకులు. పనిలో మధ్యలో దాహం వేసి నీళ్లు త్రాగడానికి తోటలో ఉన్న నీటి సంపు దగ్గరికి వెళ్లారు .మొదట సంపులోకి దిగిన నాగేంద్ర కాలుజారి నీటిలో పడిపోగా, తమ్ముడైన చరణ్ అన్నను కాపాడే ప్రయత్నంలో వెంటనే లోపలికి దిగాడు. కానీ ఇద్దరికీ ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయి ప్రాణాలు కోల్పోయారు. అన్నను వదిలి వెళ్లని తమ్ముడు, తమ్ముడిని రక్షించాలనుకున్న అన్న ఇద్దరూ మృత్యువాత పడ్డారు. కొన్ని నిమిషాలు గడిచినా ఇద్దరూ పనికి రాకపోవడంతో తోటి కూలీలు ఆందోళన చెంది నీటి సంపు వైపు వెళ్లగా, నీటిలో తేలుతున్న ఇద్దరి మృతదేహాలు చూసి విలపించారు. జరిగిన సంఘటనను గ్రామానికి సమాచారం అందించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయగా, బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పేద కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు ఇలా ప్రాణాలు కోల్పోవడం గ్రామంలోనే కాదు, కళ్యాణదుర్గం ప్రాంతంలో కూడా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఇద్దరు అన్నదమ్ములను కోల్పోయిన కుటుంబం తీరని దుఃఖంలో మునిగిపోయింది. కాగా నాగేంద్ర భార్య ప్రస్తుతం గర్భవతి గా ఉండటంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## విజయాధాత్రి ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో నిరు పేదలకుసేవ కార్యక్రమం..!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 07, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** విజ యాధాత్రి ప్రాజెక్ట్స్ వారు మానవ సేవే... మాధవ సేవ అనే ఉద్దేశంతో... సమాజ సేవలో భాగంగా రోడ్లపై జీవిస్తున్న నిరు పేద ప్రజలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగానే విజయాధాత్రి ప్రాజెక్ట్స్ రియల్ ఎస్టేట్ రంగంలో ఓపెన్ ప్లాట్స్ మరియు విల్లాస్ ద్వారా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టడం తో పాటు, సమాజానికి ఉపయోగపడే విధంగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం విశేషం....!విజయాధాత్రి ప్రాజెక్ట్స్ నుండి ఇలాంటి మరెన్నో సేవ కార్యక్రమాలు ముందుకు తీసుకు వెళ్ళాలని కోరుకుందాం. ఈ కార్యక్రమంలో విజయాధాత్రి ప్రాజెక్ట్స్ సంస్థ ఎండీ తోరిళికొండ దుర్గ ప్రసాద్,సిఈవో గణేష్ మరియు మార్కెటింగ్ టీం సభ్యులు పాల్గొని సేవ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

## గంగమ్మ తల్లి జాతరకు హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్..





**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం నందు పామిడి మత్స్యకారుల సేవా సంఘం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి జాతర మహొత్సవానికి హాజరై గంగమ్మ తల్లి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం గారి తనయుడు యువ నేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ గారు అనంతరం మత్స్యకారులు గుమ్మనూరు ఈశ్వర్ గారితో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గంగమ్మ తల్లి దేవాలయ కమిటీ భవనము నిర్మాణానికి నోచుకోవడం లేదని ఎలాగైనా సరే మీరే ఈ భవనాన్ని పూర్తి చేసి ఇవ్వాలని కోరగా స్పందించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ గారు అందరి సహాయ సహకారాలతో కచ్చితంగా కమిటీ భవనాన్ని పూర్తిచేసి వచ్చే జాతరలోపు కానీ అంతకన్నా ముందే గాని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది... ఈ సందర్భంగా మత్స్యకారులు మరియు వార్డు ప్రజలు గుమ్మనూరు ఈశ్వర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# దేశంలో విమాన సర్వీసులు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలి

## సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



**రాయచోటి డిసెంబర్ 07 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణి, కార్పొరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిదిగాళ్ళ శ్రీనివాసులు, అన్నారు, ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ విమాన టికెట్ల అసహజ పెరుగుదల, అస్తవ్యస్తమైన షెడ్యూల్‌లు, తరచూ రద్దులు, సేవల లోపం ప్రజలపై భారం పెరుగుతున్నాయన్నారు విమాన చార్జీల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు కంపెనీల నియంత్రణ కోసం బలమైన నిబంధనలు అమలు చేసి, ప్రజా ప్రయోజనాలను కాపాడాలి. తరచూ విమానాలు రద్దు చేసే కంపెనీలపై కఠిన చర్యలు, తీసుకొని బాధితులకు సరైన పరిహారం ఇవ్వడం నిర్బంధం చేయాలి.ప్రాంతీయ విమానాశ్రయాల అభివృద్ధి వేగవంతం చేయాలి, చిన్న పట్టణాలకు సులభంగా చేరుకునేలా యు డిఎన్ ప్రాజెక్టును పారదర్శకంగా అమలు చేయాలి .ఇండిగో, ఎయిర్ ఇండియా సహా ప్రజా రంగ విమాన సంస్థల ను బలోపేతం చేయాలి, ఉద్యోగులను రక్షించాలిప్రయాణికుల హక్కులను రక్షించడం, అందరికీ అందుబాటు ధరలో విమాన ప్రయాణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కార్పొరేట్ లాభాలకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను సిపిఐ పార్టీగా తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజల ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలను తక్షణమే ఉపసంహరించాలి, కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాలు మానుకొని ప్రభుత్వ రంగ సంస్థలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి జగన్ బాబు, ఆంజనేయులు, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# నాగవంశ సంక్షేమానికి కృషి చేస్తా

- ప్రతీ ఒక్క జిల్లాలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు ప్రతిపాదిస్తా
- నాగవంశ కులాన్ని బిసి డీ నుండి బీసీ ఏ జాబితాలోకి మార్చేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి
- నాగవంశీయులందరూ సమన్వయంతో బీసీ ఏ జాబితాలోకి చేర్చేందుకు పోరాడదాం : నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు
- కూటమి ప్రభుత్వం తోనే బీసీలకు మేలు జరుగుతుంది
- పొందూరు లో నాగవంశ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయాలి
- నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ





**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :**కూటమి ప్రభుత్వ నాయకత్వంలో నాగవంశ అభివృద్ధికి ,సంక్షేమానికి కృషి చేస్తానని నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ ఆహ్వానం మేరకు ఆదివారం నాడు ఆమె స్వగృహానికి రమణారావు చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ ,శ్రీనివాస రావు దంపతులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.రాంబిల్లి నాగరాజు , అనకాపల్లి రంగారావు ( లాయర్ ) ,ఎరుబోతు భాస్కర రావు , రాంబిల్లి శ్రీను ,చింతకాయల రామారావు , మల్లిక భుజంగ రావు ,ఆర్ రాంబాబు ,రాంబిల్లి శ్రీను ,రాంబిల్లి శ్రీనివాస రావు తదితర నాయకులతో కుటుంబ సభ్యులతో కలిసి రమణారావు కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పొందూరు లో విజయలక్ష్మీ నివాసం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ వర్గమే ఉందన్నారు. బీసీ ల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ తమ తమ నియోజకవర్గాల్లో బీసీ ల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలో నాగవంశ కుటుంబ సభ్యులు శుభ కార్యాలు జరుపుకునేందుకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రానికి ఈశాన్య ప్రాంతంలో ఒక జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి అయ్యేందుకు చేరువలో ఉందని తెలియజేశారు. నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ తమ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ విషయం పై స్పందించి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. స్థలాన్ని కేటాయించి ప్రభుత్వం తరుపున నిధులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనిటీలో ఉన్న పెద్దలందరూ కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. వీటితో పాటు వెనుకబడిన నాగవంశ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏ జాబితాలోకి చేర్చేందుకు అందరం కలిసి కట్టుగా పోరాడాలన్నారు. గతంలో 2014 లో చంద్రబాబు నాయుడు తన ఎన్నికల మేనిఫెస్టో లో బీసీ డి నుండి బీసీ ఏ లోకి చేరుస్తామని హామీ ఇచ్చారని కానీ ఆ తరువాత ఐదేళ్ల పాటు ప్రభుత్వం అధికారంలోకి లేకపోవడంతో సాధ్యకలేదన్నారు. ప్రస్తుతం మన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి బీసీ ఏ జాబితాలోకి చేర్చేందుకు అందరం సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో మాజీ ముఖ్యమంత్రి కేటీఆర్ నాగవంశ కులాన్ని బీసీ జాబితా నుండి తొలగించారని , తిరిగి మరలా బీసీ జాబితాలో చేర్చాలని అక్కడి నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల హరారాబాద్ లో జరిగిన నాగవంశ వనభోజన మహోత్సవానికి వారి ఆహ్వానం మేరకు వెళ్ళడం జరిగిందని , అప్పుడు వారి సమస్యలను విన్నవించారని తెలిపారు. ఈ సందర్భంగా నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యంతోనే టిడిపి ప్రభుత్వం ఆవిర్భవించి ందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం బీసీ ల అభివృద్ధికి కృషి చేయాలని ,వెనుకబడిన తమ కులాన్ని బీసీ డి నుండి బీసీ ఏ లోకి చేర్చాలని కోరారు. వీటితోపాటు పొందూరు మండలం లో నాగవంశ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. అనంతరం శ్రీకాకుళం లో నాగవంశ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాగవంశ ఆత్మీయ కలయిక వనభోజన మహోత్సవానికి రమణారావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నాగవంశ సంక్షేమ సంఘం సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈయనతో పాటు అనకాపల్లి విజయలక్ష్మీ కూడా ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాగవంశ సంక్షేమ సంఘ సభ్యులు , పలు పార్టీ నాయకు , కార్యకర్తలు , నాగవంశ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా విద్య శిబిరానికి విశేష స్పందన



- అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు
- డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బంది
- పలు సూచనలు ,సలహాలు అందజేసిన వైద్యులు
- గ్రామీణ ప్రాంతాలకు కార్పొరేట్ వైద్యం అందించడమే ధ్యేయం
- డాక్టర్ అన్నెపు శశిధర్ ( ఎం. డి )

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల రోడ్డు లో గల పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటైన శశిధర్ ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ , స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరానికి పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మంది తరలివచ్చి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో డాక్టర్ అన్నెపు శశిధర్ ( ఎం. డి ,జనరల్ మెడిసన్ , షుగర్ వ్యాధి వైద్య నిపుణులు ) ఆధ్వర్యంలో సిబ్బంది ఉచితంగా బీపీ ,షుగర్ , థైరాయిడ్ , ఎముకల సాంద్రత వంటి పలు సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో నేడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ అన్నెపు శశిధర్ తెలిపారు. ప్రజలు తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అనంతరం అనకాపల్లి విజయలక్ష్మీ ,రేగిడి లక్ష్మీ మాట్లాడుతూ అత్యవసర వైద్య పరిస్థితులు ఏర్పడిన సమయంలో సరైన వైద్యం అందక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటువంటి తరుణంలో డాక్టర్ శశధర్ పొందూరు పట్టణంలో శశిధర్ ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఆసుపత్రి ఏర్పాటు చేయడమే కాకుండా ప్రజల కొరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఆయన సామాజిక సేవాతత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇదేవిధంగా ప్రజలకు మరింత వైద్య సేవలను అందజేయాలని వారు ఆకాంక్షించారు.



# శ్రీ కాళికామాత ఆలయ అధ్యక్షుడు దురుగడ్డ శ్రీ.రవీంద్ర చార్లు దంపతులకు సన్మానం.



**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ లోని శ్రీ శారద శిల్పకళామందిరం ఆవరణలో ఆదివారం భవాని దీక్ష భక్త బృందం శ్రీ కాళికామాత ఆలయ కమిటీ చైర్మన్ దురుగడ్డ రవీంద్రాచారి దంపతులను ఘనంగా సత్కరించారు. దీక్షలు స్వీకరించిన భవాని సంఘం ఆధ్వర్యంలో ఇటీవల చండీయాగం నిర్వహించడం జరిగింది. ఇందుకు భవానీలకు అన్ని విధాలుగా సహకరించిన శ్రీ కాళికామాత ఆలయ అధ్యక్షుడు బిక్ష దాత రవీంద్ర చార్లు దంపతులను, భవానీలు శాలువా, పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగేపల్లిలో జలహారతితో ప్రారంభమైన కృష్ణ జలాల ప్రవాహం





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 7 :** గుడిబండ:మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో కృష్ణా జలాల ప్రవేశాన్ని పురస్కరించుకుని గ్రామస్తులు, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కృష్ణా నదీ జలాలు మండలంలోకి ప్రవేశించడంతో గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొని, ఈ క్షణాన్ని చారిత్రాత్మకంగా గుర్తుంచుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తికి గుడిబండ మండల టీడీపీ నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణా జలాలను అమరపురం వంటి మారుమూల గ్రామాల వరకూ తీసుకురావాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం చేసిన కృషిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు, “మడకశిర నియోజకవర్గంలోని అన్ని చెరువులు త్వరలోనే నిండనున్నాయి. ఇది రైతులకు కొత్త ఆశలు నింపే పరిణామం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడిబండ మండల టీడీపీ అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, లాయర్ శివకుమార్, బూదిపల్లి జయరామప్ప, బంగి భగవాన్, పుట్ట లింగప్ప, తిమలాపురం జయన్న, శ్రీరామప్ప, జానీ, సత్యప్ప, జగదీష్, కిష్టప్ప, శివకుమార్, మల్లికార్జునప్ప, దేవరాజ్, రవికుమార్, ఈరన్నతో పాటు సింగేపల్లి గ్రామ ప్రజలు, రైతులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బైక్ దొంగల బృందాన్ని పట్టుకున్న బాపట్ల సిసిఎస్




**బాపట్ల డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా సిసిఎస్ పోలీసులు వరుస దొంగతనాలను ఛేదిస్తూ ముగ్గురు బైక్ దొంగలను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ. 21.2 లక్షల విలువైన 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదివారం వెల్లడించారు. వారం రోజుల్లో మొత్తం 60 బైకులు ఫిర్యాదుదారులకు తిరిగి ఇవ్వబడ్డాయని తెలిపారు. లారీ డ్రైవర్‌గా పనిచేసే కగ్గ. సాంబశివరావు గత రెండు సంవత్సరాలుగా వివిధ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడి 33 బైకులను దొంగిలించినట్లు తెలిసింది. చీరాల పరిసరాల్లో నివసించే గోపిరాజు, దుర్గా అన్నదమ్ములు ఆర్థిక ఇబ్బందులతో నలుగు బైకులను దొంగిలించినట్లు వెల్లడైంది. సాంకేతిక ఆధారాలతో రెండు ప్రత్యేక బృందాలు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశాయని ఎస్పీ తెలిపారు. వాహనాలను సురక్షితంగా ఉంచేందుకు ప్రజలు సేఫ్టీ లాక్‌లు, జిపిఎస్ పరికరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలని సూచించారు. కేసు ఛేధనలో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ప్రోత్సాహకాలు అందుకున్న వారిలో సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, ఇన్స్పెక్టర్ ప్రేమయ్య, బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ రాంబాబు, చీరాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, సిసిఎస్ ఎస్ఐ రాంబాబు, సిసిఎస్ కానిస్టేబుల్స్ కోటేశ్వరరెడ్డి, కృష్ణ, సురేష్, దాసు, చిరంజీవి, హోంగార్డ్ రవూఫ్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు

# నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు కు ఘన సత్కారం

**– పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :**కూటమి ప్రభుత్వం పలు కార్పొరేషన్లకు చైర్మన్లు , డైరెక్టర్లను నియమించిన నేపద్యంలో ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎరుబోతు రమణారావు ఇటీవల ప్రమాణ స్వీకారం చేయడం విదితమే . ఆదివారం నాడు పొందూరు లో పర్యటించిన సందర్భంగా రమణారావు తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ స్వగృహానికి వెళ్లారు. ఈ మేరకు తన సతీమణి రెండవ ఎంపీటీసీ అనకాపల్లి వాణీ , మొకర సత్యన్నారాయణ ( ఎం.ఎస్. ఎన్) ,పలువురు కార్యకర్తలతో కలిసి రమణారావు రావు కు చిన రంగ స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు గానూ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.


# కడప పోలీసుల ఆధ్వర్యంలో ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం



**డిసెంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కొనసాగుతోన్న ఫేస్ వాష్ అండ్ గో కడప జిల్లా పోలీసులు నిర్వహించారు. రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా "ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమం చేపట్టారు.రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా పోలీసు అధికారులు తమ సిబ్బందితో అర్ధరాత్రి దాటాక లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపుతున్నారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు.


# చిల్లంగిలో ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు.

**–ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ.**



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి :** చిల్లంగి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు.చిల్లంగి గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ పారిశ్రామికవేత్త,గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను ప్రతి యేటా ఘనంగా నిర్వహించడంపట్ల కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ సందర్భంగా ముందుగా చింతల తోటలో ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పరమేశ్వరుల ఉత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కిర్లంపూడి, జగపతినగరం, గెద్దనాపల్లి, పెద్దనాపల్లి, వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ స్థాయిలో ప్రజలు తరలివచ్చి కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుంతకల్లు నియోజకవర్గం యాదవుల ఆత్మీయ సమ్మేళనం







**గుత్తి** : పట్టణంలోని తాడపత్రి రోడ్డు నందు గల శ్రీకృష్ణ మందిరం ఆవరణలో గుంతకల్లు నియోజకవర్గం స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో యాదవుల యొక్క ఐక్యత వర్ధిల్లాలని ముక్తకంఠంతో నినదించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వతంత్రులుగా బరిలో నిలిచి గెలుపోటములను నిర్ణయిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లాయర్ రాజశేఖర్ యా దవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి యాద వ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, రాష్ట్ర యాదవ సంక్షేమ సంఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుత్తి మండల యాదవ సం ఘం అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర యాదవ సంఘం యువజన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్, గుత్తి మున్సి పాలిటీ వైస్ చైర్పర్సన్ వరలక్ష్మి యాదవ్, మహిళా ఉపాధ్య క్షురాలు రాధా యాదవ్, ఉపాధ్యక్షులు శంకర్ మహదేవ్, న ంద్యాల శ్రీనివాసులు, అశోక్, తిరుపాల్, వీరాంజనేయులు, నంద్యాల ఆది రెడ్డి యాదవ్, నరసింహులు, ఇసురళ్ళా పల్లి కిట్ట, సెక్రెటర్లు సూర్యనారాయణ, బలరాముడు, మెకానిక్ రా ము మాధవయ్య,ట్రెజరర్లు చిన్నఓబయ్య యాదవ్, ఓబు లరాజు ఓబులప్ప, నియోజకవర్గపు యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# శిఖరమే లక్ష్యం-విద్యార్థుల అడుగులు ఆ దిశగా సాగాలి

**ముప్పిడి నాగేశ్వర రెడ్డి**











**రెడ్డిగూడెం/జి.కొండూరు:( డిసెంబర్ 07, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వం ొరావు):**మైలవరం నియోజకవర్గ పరిధిలోని రెడ్డిగూడెం మండలానికి చెందిన ఏంఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిగూడెంలో యుటిఏఫ్ ఆధ్వర్యంలో రూపొం దించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముప్పిడి నాగేశ్వర రెడ్డి మాట్లా డతూ...ఈ మెటీరియల్ విద్యార్థులకు పరీక్షల సమయంలో మార్గదర్శకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే పుస్తక పఠనం అంటే ఒత్తిడి కాదు, అది అవకాశాల ద్వారం. మనసులో లక్ష్యం స్పష్టం అయితే కష్టాలు అడుగుల క్రింద పడతాయి. మీ చదువు మీ భవితవ్యాన్ని మార్చుతుంది" అని విద్యార్థులను ఉద్దేశించి ఆయన అన్నారు.విద్యార్థులు పట్టుదల, సమయపాలన, క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఫలితాలు సాధించడం తథ్యం అని సూచించారు. ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,యుటిఏఫ్ ప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్లగట్ల టిడిపి నాయకులు మరియు ఆళ్లగడ్డ టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ప్రెస్ మీట్



**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** గత కొద్ది రోజుల క్రితం నల్లగట్ల చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్మాణంకు టిడిపి నాయకులకు కమిషన్ ఇవ్వాలంటూ రాసిన వ్యాఖ్యలను నల్లగట్ల టిడిపి నాయకులు మరియు ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి ఖండించడం జరిగింది.టిడిపి నాయకుడు గుర్రప్ప యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడే చెన్నకేశవ స్వామి గుడి నిర్మాణం కు సాంక్షన్ చేయడం జరిగిందని కానీ ప్రభుత్వం మారడంతో ఆలయ నిర్మాణం ఆగిపోయిందని, వైసిపి నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి గత ఐదు సంవత్సరాలు దేవుని మన్యం వేలంపాట వేయకుండా గుడి నిర్మాణాన్ని అడ్డుకొని గ్రామంలో చాలా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు.మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకొని వెళ్లి ఎండోమెంట్ వాడితో మాట్లాడి గుడి నిర్మాణం కై మేము అందరమూ అర్జీలు ఇచ్చి కష్టపడుతుంటే వైసీపీ నాయకులు ఓర్వలేక సాక్షి పేపర్లో ఇష్టం వచ్చినట్లుగా టిడిపి నాయకులు కమిషన్లు అడుగుతున్నారు అంటూ రాపించడం పద్ధతిగా లేదని తెలిపారు.ప్రజల కోసం గుడి నిర్మాణం కోసం ఏదైనా ఉంటే సహాయం చేయాలని ఇలా లేనిపోని అబాండాలు వేసి టీడీపీ నాయకుల పై మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిపై తప్పుడు వ్రాతలు రాపించడం పద్ధతి కాదని కచ్చితంగా నల్లగట్లలో చెన్నకేశవ స్వామి గుడి కట్టి తీరుతమని ఎవరు ఇక్కడ కమిషన్ల కోసం మీ వైసీపీ నాయకులాగా కక్కుర్తి పడటం లేదని తెలిపారు.మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దేవాలయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి తో మాట్లాడి పాతబడిన ఆలయాలకు పునరుద్ధరణ పనుల కోసం దాదాపుగా నియోజకవర్గంలో 6 దేవాలయాలకు సంబందించి 4 కోట్ల రూపాయలు మంజూరు చేపించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా దేవాలయాల పునరుద్ధరణ కోసం ఎంతో కష్టపడుతున్నారని అనవసరమైన వ్యాఖ్యలు చేసి సాక్షి పేపర్లో రాయొద్దని తెలియజేశారు.

సీఎం చంద్రబాబు నాయుడు కు ఎంతో చిత్తశుద్ధి ఉందని, ఆంధ్రప్రదేశ్ లో ఆలయాల అభివృద్ధి కోసమే ఎంతో కృషి చేస్తున్నారని, వైసీపీ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి మీ విలువలను పోగొట్టుకోవద్దని మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# నల్లగట్ల టిడిపి నాయకులు మరియు ఆళ్లగడ్డ టిడిపి కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి ప్రెస్ మీట్

**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** గత కొద్ది రోజుల క్రితం నల్లగట్ల చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్మాణంకు టిడిపి నాయకులకు కమిషన్ ఇవ్వాలంటూ రాసిన వ్యాఖ్యలను నల్లగట్ల టిడిపి నాయకులు మరియు ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరి కుమార్ రెడ్డి ఖండించడం జరిగింది.టిడిపి నాయకుడు గుర్రప్ప యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడే చెన్నకేశవ స్వామి గుడి నిర్మాణం కు సాంక్షన్ చేయడం జరిగిందని కానీ ప్రభుత్వం మారడంతో ఆలయ నిర్మాణం ఆగిపోయిందని, వైసిపి నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి గత ఐదు సంవత్సరాలు దేవుని మన్యం వేలంపాట వేయకుండా గుడి నిర్మాణాన్ని అడ్డుకొని గ్రామంలో చాలా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు.మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకొని వెళ్లి ఎండోమెంట్ వాడితో మాట్లాడి గుడి నిర్మాణం కై మేము అందరమూ అర్జీలు ఇచ్చి కష్టపడుతుంటే వైసీపీ నాయకులు ఓర్వలేక సాక్షి పేపర్లో ఇష్టం వచ్చినట్లుగా టిడిపి నాయకులు కమిషన్లు అడుగుతున్నారు అంటూ రాపించడం పద్ధతిగా లేదని తెలిపారు.ప్రజల కోసం గుడి నిర్మాణం కోసం ఏదైనా ఉంటే సహాయం చేయాలని ఇలా లేనిపోని అబాండాలు వేసి టీడీపీ నాయకుల పై మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిపై తప్పుడు వ్రాతలు రాపించడం పద్ధతి కాదని కచ్చితంగా నల్లగట్లలో చెన్నకేశవ స్వామి గుడి కట్టి తీరుతమని ఎవరు ఇక్కడ కమిషన్ల కోసం మీ వైసీపీ నాయకులాగా కక్కుర్తి పడటం లేదని తెలిపారు.మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దేవాలయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి తో మాట్లాడి పాతబడిన ఆలయాలకు పునరుద్ధరణ పనుల కోసం దాదాపుగా నియోజకవర్గంలో 6 దేవాలయాలకు సంబందించి 4 కోట్ల రూపాయలు మంజూరు చేపించడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా దేవాలయాల పునరుద్ధరణ కోసం ఎంతో కష్టపడుతున్నారని అనవసరమైన వ్యాఖ్యలు చేసి సాక్షి పేపర్లో రాయొద్దని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు కు ఎంతో చిత్తశుద్ధి ఉందని, ఆంధ్రప్రదేశ్ లో ఆలయాల అభివృద్ధి కోసమే ఎంతో కృషి చేస్తున్నారని, వైసీపీ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి మీ విలువలను పోగొట్టుకోవద్దని మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి తెలియజేయడం జరిగింది.



# అంబేద్కర్ అందరికీ ఆదర్శం: జిల్లా జడ్జి బీర శ్రీను





## కవిటంలో ట్యూషన్ సెంటర్ ప్రారంభం

**ప్రజాజ్యోతి, పోడూరు, డిసెంబర్ 07:** అంబేద్కర్ ఆదర్శంతోనే సంకల్పంతో ఉన్నత స్థాయిలో జిల్లా (జడ్జి) న్యాయమూర్తిగా ఉన్నానని, కాకినాడ జిల్లా సివిల్ జడ్జి అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపకులు బీర శ్రీను అన్నారు. పోడూరు మండలం కవిటం పాటిమీద ఆదివారం 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే 45 మంది విద్యార్థిని విద్యార్థులకు ట్యూషన్ మాస్టర్ ఏర్పాటు చేసి ట్యూషన్ సెంటర్ లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడు పడిన కష్టాలను ఈనాడు పేద విద్యార్థులు పడకూడదనే విద్యాభ్యాసంతో మంచి చదువు ద్వారా ఆయన సాధించిన విజయాలను ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ ఆలోచనలతో నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానని జడ్జి గుర్తు చేశారు. ఆచంట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన హైస్కూళ్లు, ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు అంబేద్కర్ ఆలోచన విధానాలతో అంబేద్కర్ సూర్తీ తో ఆయన పడిన కష్టం పేద విద్యార్థులు పడకూడదనే సదుద్దేశంతో విద్యాభివ ృద్ధికి ట్యూషన్ సెంటర్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ అసోసియేషన్ ద్వారా దాదాపుగా నియోజకవర్గంలోని 150 మంది గవర్నమెంట్ ఎంప్లాయిస్ సభ్యులుగా చేరి అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా ట్యూషన్న చెప్పించడం అవసరమైన స్టడీ మెటీరియల్ ఇప్పించడము పేద విద్యార్థులకు సాయంగా నిలవాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు కొల్లు శ్రీను యడ్ల వీరాస్వామి, మైలే వెంకటేశ్వరరావు, పోతుమూడి రామచంద్రరావు, బుడితి భీమారావు తరపట్ల మోహనరావు, చిట్టిబాబు ట్యూషన్ మాస్టారు సదమల్ల శ్రీను,యెల్లమెల్లి శ్రీను, విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సన్నాహాలు

- పార్టీలకు అతీతంగా సుమారు 400 పైగా ఒక చోట చేరిన కళింగ ప్రముఖులు , ప్రతినిధులు
- వైశ్యరాజు కన్వేషన్స్ లో సమావేశం ఏర్పాటు చేసిన కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ
- కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పలు అంశాలపై చర్చ







**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 28 వ తేదీన నిర్వహించే కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం నాడు శ్రీకాకుళం సింహద్వారం వద్ద ఉన్న వైశ్య రాజు కన్వెన్షన్ ( పైడి త్రిమూర్తులు కళ్యాణ మండపం ) వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పొందూరు , ఆమదాలవలస, ఎచ్చెర్ల మండలాలకు సంబంధించిన జెడ్పీటీసీలు ,ఎంపీపీలు , సర్పంచులు , ముఖ్య నాయకులు ,కళింగ ప్రముఖులు ,వైకాపా ,టిడిపి,జనసేన ,బీజేపీ ,సిపిఎం ,సిపిఐ కళింగ ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా సుమారు 400 పైగా పాల్గొన్నారు. ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ కు వెళ్ళే దారిలో ఉన్న కీ.శే. చౌదరి సత్యన్నారాయణ తోట వద్ద ఈ నెల 28 వ తేదీన జరగబోయే కళింగ ఆత్మీయ కలయిక సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు పలు అంశాలు , ఏర్పాట్లు గురించి చర్చించి సలహాలు , సూచనలు అందజేశారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నుండి పాల్గొనే ఈ కార్యక్రమంలో కళింగ కుటుంబీకులు అందరూ కుటుంబ సమేతంగా పాల్గొంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గుంటూరులో డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో అవగాహన ర్యాలీ



**గుంటూరు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ఫిట్ ఇండియా స్ఫూర్తితో, మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీస్–ఈగల్ విభాగం ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో %--% సైకిల్ తొక్కు బ్రో అవగాహన సైకిల్ ర్యాలీని ఆదివారం ఉదయం నిర్వహించారు. నల్లపాడు టిడ్కో గ ృహాల వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ స్వరభారతి నగర్, జెకేసీ కాలేజీ, గుజ్జనగుండ్ల సర్కిల్, స్వామి థియేటర్, టీజేపీఎస్ కాలేజీ మీదుగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు సాగింది. సుమారు 500 మంది విద్యార్థులు, సైక్లిస్టులు, ప్రజలు, పోలీసులు పాల్గొనగా ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ర్యాలీని ఈగల్ ఐజీ ఆకే. రవిక ృష? ఐపీఎస్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఐఏఎస్, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు ఐపీఎస్ లు ప్రారంభించి ప్రజలకు మాదక ద్రవ్యాలు కలిగించే ప్రమాదాలను వివరించారు. యువతే దేశ భవిష్యత్తు కావడంతో డ్రగ్స్ బారిన పడకుండా సైకిల్ తొక్కడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించాలని అధికారులు సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం “కిక్” కోసం ప్రారంభమై జీవితాలను నాశనం చేస్తుందని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే 1972 లేదా డయల్ 112 కి సమాచారమివ్వాలని ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అధికారులు పిలుపునిచ్చారు. గురుకుల పాఠశాల, మాస్టర్ మైండ్స్, శ్రీ చైతన్య, చలపతి, 24 బి ఎన్ ఎన్ సి సి, రెడ్ క్రాస్, సైకిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంపై ప్రజలు సంత ృప్తి వ్యక్తం చేస్తూ సమాజ హితం కోసం పోలీస్ తీసుకున్న ఈ ప్రయత్నాన్ని అభినందించారు.

# సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయం.

### -సుధాకర్ ఘన సన్మాన కార్యక్రమంలో పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ప్రముఖ పారిశ్రామికవేత్త, గొప్ప ఆధ్యాత్మికపరుడు సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ ఆధ్యాత్మిక సేవలు ప్రశంసనీయమని పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మ కు ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌరీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ చిల్లంగి గ్రామంలో పుట్టి,ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఎదిగి రాజమహేంద్రవరం, హైదరాబాద్ వంటి నగరాలలో బాగా స్థిరపడినప్పటికీ పుట్టిన గ్రామంలో సేవలు చేయడం అభినందనీయమన్నారు. చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారికి సుమారు 11 లక్షల రూపాయలతో వెండి కిరీటం, అష్టలక్ష్మి అమ్మవారికి సుమారు 10 లక్షల 50వేల రూపాయలు విలువ చేసే 10 జతల బంగారు శతమానాలు,ముక్కుపుడకలు చిల్లంగి గౌరీ సంక్షేమ సంఘం కళ్యాణ మండపంలో లక్షా 50 వేలు విలువ చేసే 5 ఏసీలు బహుకరించడమే కాకుండా, చిల్లంగి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో నిర్మాణంలో ఉన్న అన్నదాన సత్రానికి 40 లక్షల రూపాయలు భారీ విరాళాలు ఇవ్వడం, కార్తీక మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 75 వేల రూపాయలు, కిర్లంపూడి సంత మార్కెట్లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి లక్షా 50,వేలు విరాళం, ప్రస్తుతం జరుగుతున్న గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు మూడు లక్షల పాతికవేలు విరాళం ఇవ్వడం ఆయన గొప్ప ఆధ్యాత్మిక సేవా గుణానికి నిదర్శనం అన్నారు. అటువంటి వ్యక్తి మన గ్రామంలో పుట్టడం మన అదృష్టం అన్నారు. సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ సంపూర? ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సంపర సుధాకర్ శ్రీ వినాయక వర్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంపర సుధాకర శ్రీ వినాయక వర్మ మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాలకు కాకుండా, హిందూ దేవాలయాల అభివ ృద్ధికి తన సంపూర? సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. పుట్టిన గ్రామంలో ఉన్న దేవాలయాల అభివ ృద్ధికి నా వంతు సహకరించడం నా అద ృష్టం గా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు,గౌరీ సంక్షేమ సంఘం నాయకులు,అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ పుట్టినరోజు వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి :** జగ్గంపేట జయ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ బచ్చు రమేష్ జన్మదిన వేడుకలు ఆయన సన్నిహితులు వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయనను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జగ్గంపేట పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుకు వైద్య సేవలు అందిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషంట్లను జాయిన్ చేసుకుని అత్యవసర చికిత్స అందిస్తూ ఆయుష్ పోస్తున్న పేదోడి డాక్టర్ రమేష్ గారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించామని ఆయన మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశెట్టి బుజ్జి, సీరపు బాలు రెడ్డి, బోండా రాజేష్,అంగజాల శ్రీను, సుంకర సతీష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ల అసోసియేషన్ సమావేశ కార్యక్రమం



**ఆళ్లగడ్డ డిసెంబర్ 08 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆదివారం మంగళగిరిలో ఆర్ ఆర్ ఆర్ కన్వెన్షన్ నందు జరిగినటువంటి ఉమ్మడి కూటమి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీల ఛైర్మన్ ల అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీమతి మైలేరి సురేఖ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ శ్రీ మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ల కాలపరిమితి, చెక్ పవర్, జీతభత్యాలు పెంపు, మార్కెట్ యార్డుల అభివ ృద్ధి సంబంధించి 13 అంశాలకు సంబంధించి ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ కి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కింజరపు అచ్చం నాయుడు కి నివేదిక ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, భరత్ కుమార్ మరియు టిడిపి, జనసేన, బిజెపి మర్కెట్ యార్డ్ ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు.

### మాజీ ఎంపీ తలారి రంగయ్యకు పత్రాలు అందజేత.




**కళ్యాణదుర్గం ఇంఛార్జి.డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి).:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర? యాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల పత్రాలను మాజీ పార్లమెంట్ సభ్యులు,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్యకి మాకోడికి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు అందజేశారు.పత్రాలను స్వీకరించిన అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ సంతకాల పత్రాలను గవర్నర్ కి సమర్పించి,ప్రైవేటీకరణ నిర?యంపై పునరాలోచన చేసేలా ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంఎస్.హనుమంతరాయుడు,సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి,వైస్ ఎంపీపీ ముత్యాలు,నాయకులు మంజునాథ్ రెడ్డి,శెట్టూరు తిప్పేస్వామి,హరినాథ్ రెడ్డి,ప్రతాప్,వీరాంజనేయులు, నాగేంద్ర, రాజీక్,మల్లికార్జున,సాయిబాబు,రవి ాబూనాయక్,నాగరాజు,గోవిందు, రామాంజనేయులు ఇతర స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు జక్కంపూడి కుమార్ కు పిత్ృవియోగం.



**పాలకొల్లు..ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 7.:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ జోన్ డి ఆర్ యు సి మెంబర్ జక్కంపూడి కుమార్ కు పిత ృవియోగం కలిగింది కుమార్ తండ్రిగారైన జక్కంపూడి నరసింహారావు (75) అస్వస్థతకు గురై పాలకొల్లు లో వారి స్వగ ృహం వద్ద శనివారం రాత్రి కన్నుమూశారు. పాలకొల్లు ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లో మేనేజర్ గా పనిచేసి పదవి విరమణ చేసి విశ్రాంత జీవితం గడుపుతూ సమాజ సేవ లో పాలు పంచుకున్న నరసింహ రావు గారికి జక్కంపూడి కుమార్ కుమారుడు కాగా కుమార్తె దాసరి ప్రభ ఉన్నారు నరసింహారావు మ ృతి సమాచారం తెలుసుకున్న పలువురు బిజెపి టిడిపి జనసేన నాయకులు నరసింహారావు మ ృత దేహాన్ని సందర్శించి పూలమాలలు నివాళులర్పించారు. ఆయన తనయుడు జక్కంపూడి కుమార్ ను పరామర్శించి తమ సంతాపం తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్



**తాళ్లపూడి,డిసెంబర్7, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన జిల్లా తెలుగు యువత నాయకులు సిద్దన రాధాక ృష? మేనత్త జల్లేపల్లి వెంకటలక్ష్మి (గౌరి)మరణించిన కారణంగా చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణిం చిన పలు కుటుంబాలను పరామర్శించారుచైర్మన్ వెంట తెలుగు యువత నాయకులు నామా సురేంద్ర కుమార్, ఆత్కూరి రాంబాబు,నక్కా చిట్టిబాబు,నీలం బద్రరావు, బోడపాటి కాశీ విశ్వనాథం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు

# వైకాపా రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీగా ఈ.రాము.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 7, (ప్రజా జ్యోతి), డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన ఉత్తర్వుల మేరకు రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీగా ఈ రాము నియమితు లయ్యారు. ఈ సందరరేగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీగా నన్ను ఎన్నుకున్నారు. తనను సహకరించిన జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య కు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇందులో భాగంగానే వైసిపి జిల్లా విభాగాల నాయకులకు, మరియు తాలూకా విభాగాల నాయకులకు, మండల కన్వీనర్ కు మండల విభాగాల నాయకులకు మండల వైసీపీ నాయకులకు కార్యకర్తలకు నా ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పార్టీ అభివ ృద్ధికి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ గెలుపుకు క ృషి చేస్తానని తెలిపారు. పార్టీకి ఏమి ఆశించకుండా కష్టపడి మన పని మనం చేసుకుంటూ పోతూ ఉంటే ఏదో ఒక రోజు పార్టీ మనల్ని గుర్తిస్తుందని మనల్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందని ఈ.రాము తెలియజేశారు.

# శ్రీ రాచపుడి నాగభూషణం కళాశాలలో ఘనంగా ఆర్మీ సాయుధ దళాల జెండా దినోత్సవం




**బద్వేల్ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్):** దేశసంరక్షణ కోసం జీవితాలను ధారపోసిన సిపాయిలను స్మరించుకోవడం మా బాధ్యత అని కళాశాల పరిపాల అధికారి రాచపుడి వెంకట సాయి క ృష? అన్నారు. నేడు శ్రీ రాచపుడి నాగభూషణం డిగ్రీ %డ% పిజి కళాశాలలో "ఆర్మీ సాయుధ దళాల జెండా దినోత్సవం" ను పురస్కరించుకొని దేశ రక్షణలో సేవచేసిన మాజీ జవాన్లను సన్మానించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న భారత సాయుధ దళాలకు చెందిన సైనికులు, అర్ధసైనిక దళాల్లో వీరమరణం పొందిన జవాన్ల కుటుంబ సభ్యులు కోసం ప్రజల్లో అవగాహన పెంచడం, వారికి సహాయం చేసేందుకు నిధులు సేకరించడం కోసం ఈ దినాన్ని జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో రామక ృష?య్య, శ్రీనివాసులు, పెంచలయ్య, క ృష? ఫర్, వెంకటేష్, మాల్యాద్రి తదితర మాజీ జవాన్లను కళాశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమ%శీ%లో కళాశాల ఎన్. సి. సి, ఏ ఎన్ ఓ, లెఫ్టినెంట్ టి.బాల ఓబులేష్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ మండలంలో వైఎస్సార్సీపీ నేత నాగేంద్ర గృహ ప్రవేశం

– జి.బి. శివకుమార్ గౌరవ ఆతిథ్యం



**గుడిబండ, ప్రజా జ్యోతి డిసెంబర్ 7 :** గుడిబండ :మండలం కరికెర గ్రామపంచాయతీ పరిధిలోని యాచ్ గొల్లహాట్టి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకుడు నాగేంద్ర నిర్మించిన నూతన గ ృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి. శివకుమార్ హాజరై, నాగేంద్రను శాలువాతో సన్మానించారు.పార్టీ కార్యకర్తల మధ్య సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా మందలపల్లి సర్పంచ్ అశ్వర్థ, గుడిబండ రాహుల్, జంపన్న, చిత్తప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, వాలంటీర్ లోకమ్మలు హాజరై గ ృహనిర్మాణానికి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామస్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. నాయకత్వం పట్ల గౌరవం, సామాజిక ఐక్యతకు ఈ వేడుక ప్రతీకగా నిలిచింది

# జాతీయ కమిషన్ల ద్వారా ప్రజలకు తగిన న్యాయం అందుతుంది

– పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ట్ ఫౌండర్ , జాతీయ అధ్యక్షులు మాధవరావు

– పొందూరు లో పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండల కేంద్రం లో ఆదివారం నాడు ఓ కల్యాణ మండపంలో జిల్లా అధ్యక్షు లు పల్ల అచ్యుత రావు పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ఫౌండర్ ,జాతీయ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ కమీషన్ల ద్వారా ప్రజలకు తగిన న్యాయం అందుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎస్సీ కమీషన్ , ఎస్టీ కమిషన్ ,బీసీ కమీషన్ , మహిళా కమీషన్ల ద్వారా ప్రజలకు కావాల్సిన న్యాయం అందించడంలో పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ముందుంటు ందన్నారు. ఏదైనా సమస్య ఉన్నట్లఅయితే మా పబ్లిక్ పర్సనల్ జస్టిస్ ను www.publicforsoci aljustic.com% పిర్యాదు చేయవచ్చునని ,భారత ప్రభుత్వం వారి కమీషన్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు మాధవరావు , రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు , కిలాన రమణ ,కిలాన భాస్కర రావు , కిలాన శ్రీను , సారిక చిన్నం నాయుడు ,కిలాన కామినాయుడు లకు పల్ల అచ్యుత రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కో ఆర్డినేటర్ శివ ప్రసాద్ , జాతీయ పి.ఆర్.ఓ హరి ప్రసాద్ , రాష్ట్ర సెక్రటరీ బోండా ఎల్లజీ , శ్రీకాకుళం జిల్లా చైర్మెన్ కూన శ్యామల రావు , విజయనగరం జిల్లా అధ్యక్షులు వాసు నాయుడు తదితరులు పాల్గొన్నారు.







# మహనీయుల ఉద్యమ సూర్తితోనే భూకబ్జాదారులపై పోరాటం

: వై శ్రీనివాసులు, తలారి వెంకటేష్ మాదిగ

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సను కూల్చివేసిన అధికారులకు క ృతజ్ఞతలు



**గుంతకల్లు డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతి బాపూ లే, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పద్మశ్రీ మందక ృష? మాదిగ మహనీ యుల ఉద్యమ ఆలోచన విధానం తో,సామా జిక సేవ బాధ్యత,బాధ్యతగా గుంతక ల్లు పట్టణంలో హైవే ప్రక్కన ఉన్నటువంటి కోట్ల రూపాయ ల విలువైన ప్రభుత్వ స్థలము ను అవినీతి అధికారులు ప్రోత్బలంతో భూకబ్జాదా రుడు ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లె క్స్ నిర్మించుకొని ఆక్రమాలకు పాల్పడ్డాడని అక్రమాలకు కూల్చివేచి ప్రభుత్వ ఆస్తి కాపాడాలని గత ప్రభుత్వం నుండి ప్రభుత్వ ఉన్నత అధికా రుల ద ృష్టికి అనేక దపాలుగా తీసుకువెళ్లి ఉద్యమాలు చేసి నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందని సంచర జాతుల సంగం రాష్ట్ర నాయకులు వై.శ్రీనివాసులు, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ తెలిపారు. ఈ సందరరేగా వై శ్రీనివాసులు, తలారి వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు కాపాడేందుకు మేము ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండగా పోరాటం చేసా మని,ఈరోజు అక్రమ రూకుల చేతిలో ఉన్న స్థలంలో ఉన్న బిల్డింగ్ల.ను కూల్చే ప్రభుత్వ స్థలంని కాపాడేందుకు అధికా రులు చర్యలు తీసుకోవడం జరిగింది.అక్రమాల మీద నేను పోరాటం చేసినప్పుడు మాకు అండగా నిలిచిన పత్రిక విలేకరులకు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు అని,స్థలం కాపాడేందుకు చర్యలు తీసుకున్న ప్రభుత్వ రెవెన్యూ సిబ్బందికి క ృతజ్ఞతలు.అలాగే ఈ.అవినీతికి కారకులైన ప్రమేయం ఉన్న..గత ప్రభు త్వంలోని అధికారుల మీద కూడా కఠిన.చర్యలు తీసుకో వాలని త్వరలో జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకువెళ్లాడుతామని తెలిపారు.గుంతకల్లు పట్టణం అభివ ృద్ధిని ఆహ్లాదాన్ని స్వచ్ఛ తము కోరుకుంటూ శ్రీనివాసులు, వెంకటేష్ తెలిపారు.

# వెంకటరావుపల్లి ఉన్నత పాఠశాలను. మోడల్ హైస్కూల్ గా తీర్చి దిద్దుతాం.. మన్నేటి




**ఉదయగిరి డిసెంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్) :** మన ఫౌండేషన్ అధినేత మన్నేటి. వెంకటరెడ్డి పాఠశాలకు అందిస్తున్న సహకారాలను గురించి "పేరెంట్స్" కు వివరిస్తూ పాఠశాల బిల్డింగ్ కావలసినటువంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ ఆటో ఫెసిలిటీ,ప్లే మెటీరియల్ ( క్రికెట్ కిట్టు), స్పోర్ట్స్ మెటీరియల్, అకాడమిక్ పరంగా విద్యార్థుల అభ్యసన అభివ ృద్ధి కావలసినటువంటి అన్ని కార్యక్రమాల్లో పూర్తి సహాయ సహకారాలు అందిస్తు, పాఠశాల ను మోడల్ హైస్కూల్ గా రూపురేఖలు మారుస్తామని.మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. వారికి పాఠశాల తరపున హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఆదే విధంగా కొండాయపాలెం పంచాయితీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీరాములు పాఠశాల విద్యా విషయాలలో అందిస్తున్న సహకారాలు, %వీజు+ూా% పేరెంట్స్ మీటింగ్ కు గాను డోనేషన్స్, %చీూా% క్యాంపెన్, పంచాయతీ పరిధిలో ""బెస్ట్ టీచర్స్ కు(3),ఘన సన్మానం నిర్వహించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు పాఠశాల తరపున పూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# దారికొచ్చేది ఎప్పుడో...?

తూతూ మంత్రంగానే ప్యాచ్ వర్కులు.?



**దుత్తలూరు డిసెంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్) :** దుత్తలూరు మండలం కమ్మవారిపాలెం టు లక్ష్మీపురం గల ఆర్ అండ్ బి రోడ్డుకి చాలా గుంతలు పడి రహదారినీ గుర్తించిన ప్రభుత్వం వారు రహదారి మరమ్మత్తుల కోరకు గత నెలలో రిపేరు ప్యాచ్ వర్క్ నిధులు మంజూరు చేశారు. అయితే గుత్తాదారుడు ఆ వర్క్ ను తూతూ మంత్రం చేసి జోబులు నింపుకున్నారే గాని, రోడ్డు మాత్రం సక్రమంగా వేయాలేకపోయారు. ఇటీవల కురిసిన వర్షాల కారణాల వల్ల రహదారిపై బయొందల కరమైన గుంతలు పడటంతో ఆ గ్రామ ప్రజలు వాహనదారులు, ఇబ్బందులకు గురవుతున్నారు.పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో రవాణా కష్టంగా మారుతుందని, ద్విచక్ర వాహనాదారులు కిందపడి, గాయాల పాలవుతున్నారని, వాహనదారులు పేర్కొంటున్నారు, రోడ్డుకు కొత్త రూపు వస్తుందనే ఆశతో ఉన్న, ఆ గ్రామ ప్రజలకు, వాహనదారులకు నిరాశే ఎదురవుతుంది. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేక, కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా, పనులు చేసి వదిలేసారని, ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి , ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ప్రయాణం సాగేలా చూడాలని గ్రామ ప్రజలు అంటున్నారు.

# అప్పన్న పరిస్థితి బాగోలేదంటేనే ఆ రోజు సహాయం చేశా.

- మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కామెంట్స్‌కు ఎంపీ వేమిరెడ్డి కౌంటర్
- ఎవరు చెబితే సహాయం చేశానో మీకు తెలియదా?
- ఈరోజు ఏ విధంగా అయితే సహాయం చేస్తున్నానో ఆరోజు కూడా అదే విధంగా చేశాను
- సహాయం చేసి కూడా బండలు మోయాల్సి వస్తోంది
- జగన్ మాటలు బాధేశాయి. అందుకే స్పష్టత ఇస్తున్నా
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు డిసెంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్) :** అప్పన్న అనే వ్యక్తి కుటుంబానికి జరుగుబాటు లేకపోవడంతోనే తాను సేవా భావంతో రూ.50 వేలు చెక్కు ఇచ్చానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిపై చేసిన అనవసర ఆరోపణలకు ఎంపీ వేమిరెడ్డి స్పష్టత ఇచ్చారు. కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ తనపై అనవసరంగా కామెంట్స్ చేశారని, తాను ఏంటో ఆయన ఆత్మకే వదిలేస్తున్నానన్నారు. ఎవరు చెబితే తాను ఇచ్చానో తెలియదా అని ప్రశ్నించారు. శ్రీకాకుళంకు చెందిన అప్పన్న అనే వ్యక్తి పేదవాడు, జరుగుబాటు లేదు అని నాడు వైవీ సుబ్బారెడ్డి దగ్గర చేరితే, సుబ్బారెడ్డి తాను సహాయం చేయలేను అని నన్ను అడిగితే... ఈ రోజు ఏ విధంగా అయితే సహాయం చేశానో.. ఆ రోజు కూడా అలాగే చేశానని కుండబద్దలు కొట్టారు. తాను మాట్లాడే విషయాలు సత్యమా, కాదా అనేది దేవుడి ముందుకు వచ్చి ప్రమాణం చేయాలన్నారు. ఎవరైనా నా దగ్గరికి వచ్చి జరుగుబాటు లేదని అంటే.. ఇప్పటికీ కూడా చాలామందికి సహాయం చేస్తున్నానని, తాను నెలలో సహాయం చేసేవాళ్ల లిస్ట్ తీస్తే చాలామంది ఉంటారన్నారు. ఈ విషయాలు వారికి కూడా తెలుసని, ఎవరు చెబితే ఇచ్చానో వారి దృష్టిలో ఉందన్నారు. అసలు తనపై అలాంటి మాటలు మాట్లాడాల్సిన అవసరమే లేదని ఖండించారు. సేవాభావంతోనే తాను సహాయం చేస్తుంటానని, సేవ చేయడం కూడా తప్పవుతోందని అన్నారు. బండలు మోయాల్సి వస్తోందని ఆవేదన చెందారు. ఎంత చేశామో, ఎవరికి చేశామో, మనం చేసే మంచేంటో దేవుడికే తెలుసని, జగన్ మోహన్‌రెడ్డి మాటలు బాధేశాయి కాబట్టే ఇప్పుడు చెబుతున్నానన్నారు.







## బాపట్లలో హ్యాపీ సండే కార్యక్రమం ఘనంగా



**బాపట్ల డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలు మరియు స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో రథం బజార్‌లో హ్యాపీ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో, భారతీయ సాంప్రదాయ నృత్యాలు, సంస్కృతి పరిరక్షణలో వాటి ప్రాధాన్యం గురించి ఆయన మాట్లాడారు. పాఠశాల%--%కళాశాల విద్యార్థుల కూచిపూడి, భరతనాట్యం నృత్యాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు నారాయణ భట్టు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, స్వఛరేద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ శాఖలో అవినీతి సామ్రాజ్యం..పర్యావరణానికి శాపం

## చెట్లు నరికితే క్షామం.. మొక్కలు నాటితే క్షేమం.. చెట్లు నరకడం మనుషులను చంపడం కన్నా దారుణం..?





**ఉదయగిరి డిసెంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్) :** చెట్లే మానవ నేస్తాలు. చెట్లు మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతున్నాయి. అవి ప్రాణ వాయువు అందించడం, కార్బన్ డయాక్సిడెంట్ ను గ్రహించడం, వాతావరణాన్ని మెరుగుపరచడం, నీరు, నేలను సంరక్షించడం, వన్యప్రానులకు ఆవాసాలను అందించడం వంటి పర్యావరణ ప్రయోజనాలను అందిస్తాయి. అంతేకాకుండా అవి కలప, ఇంధనం, పండ్లు, నీడ, ఆహారం వంటి భౌతిక వనరులను మానవులకు అందిస్తాయి. చెట్ల వలన అనేక పర్యావరణ ప్రయోజనాలు ఉన్నాయి, గాలి నాణ్యతను మెరుగుపరచడం, వర్షాలు కురవడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

### ఆస్తులు లేకున్నా బ్రతకలం.... ఆక్సిజన్ లేకపోతే బ్రతకలేం....

అనుమతి లేకుండా, ఏదైనా చెట్లను నరికి వేయడం, వేరు చేయడం లేదా ఉద్దేశపూర్వకంగా నాశనం చేయడం నేరమని చట్టాలు చెబుతున్నాయి. కానీ నెల్లూరు జిల్లాలోని ముఖ్యంగా.... ఉదయగిరి, సీతారాంపురం, దుత్తలూరు, వరికుంటపాడు, మండలాలలో యదేచ్ఛగా చెట్లు నరకడం కొనసాగుతుంది. ఈ కలపను ఉదయగిరి పరిసర ప్రాంతాలలో , బొగ్గు బట్టి నిర్వహణకు, టింబర్ డిపోలకు, చేరవేసి కేటుగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక మొక్క చెట్టుగా, మహా వృక్షంగా మారాలంటే కొన్ని వందల ఏళ్ళు పడుతుంది. నేటి హైటెక్ కాలంలో మిషన్ రావడం వల్ల రెండు నిమిషాలలో మహా వృక్షాన్నినైనా నేలకోల్చవచ్చు. అందువలన ఈ ప్రాంతంలో కొంతమంది చెట్లు నరకడం వ్యాపారంగా మలుచుకొని సొమ్ము చేసుకుంటూ... పర్యావరణ సమస్యను గాలికి వదిలేస్తున్నారు. కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు కొందరి అవినీతి వల్ల ఎదొచ్చుగా కొన్ని వందల చెట్లు కనుమరుగైపోతున్నాయి. అటవీశాఖ అధికారులు ఒక్కో ట్రాక్ లోడు కు 2 నుండి5 వేల రూపాయలు వరకు ముడుపులు తీసుకుంటూ... చెట్లు నరకడాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులకు తెలియకుండా ఎవరైనా చెట్లు నరికి రవాణా చేస్తూ పట్టుబడితే పదివేల వరకు తీసుకొని కేసులు లేకుండా ముడుపులు తీసుకుని వదిలి వేస్తున్నారు. క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న ఫారెస్ట్ అధికారులకు ఈ ముడుపులు అందుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. అడవులను రక్షించాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి చెట్లు నరికి వ్యాపారం చేస్తుంటే చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. కంచె చేను మేసిన చందాగా అటవీశాఖ అధికారులు తీరు ఉందని తీవ్ర విమర్శ ఉంది. ప్రతిరోజు అక్రమ కలప రవాణా జరుగుతున్న అధికారులు ఎక్కడ ఒక వాహనాన్ని పట్టుకున్నట్టు దాఖలు లేవు. ప్రతిరోజు రోడ్లమీద సాయంత్రం ఆరు దాటిన తర్వాత అటవీ శాఖ కన్ను సైకలలో కలప అక్రమ రవాణా జరుగుతుంది. ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. చెట్లు నరకాలంటే అటవీశాఖ లేదా స్థానిక సంస్థల గ్రామపంచాయతీ లేదా పురపాలక సంఘం నుంచి అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా చెట్లు నరకడం చట్ట విరుద్ధం. దీనికి జరిమన లేదా జైలు శిక్ష పడవచ్చు. 1927, 19 80, అటవీ చట్టాలు అనేవి అడవులను రక్షించడం కోసం ఏర్పాటు చేశారు. 19 67 ఆంధ్రప్రదేశ్ అడవుల రక్షణ చట్టం, 2002 వాల్టా చట్టం తీసుకురావడం జరిగింది. అన్యాయంగా చెట్లను నరకడం మనుషులను చంపడం కన్నా దారుణమని సుప్రీంకోర్టు ఒక కేసులో వ్యాఖ్యానించింది. చెట్లు నరికిన ఒక వ్యక్తికి ఒక చెట్టు నరికినందున లక్ష్య చొప్పున జరిమానా శిక్షణ విధించింది, హరిత ఆంధ్ర ప్రదేశ్ సృష్టికర్తలు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు పెంపకాన్ని ఒక యజ్ఞంలో చేపట్టి “వనం మనం”కార్యక్రమాన్ని చేపట్టి వాతావరణ సమతుల్యతలను కాపాడి ప్రజలకు మెరుగైన జీవన విధానాన్ని అందించడానికి బహత్కర కార్యక్రమం చేపట్టడం జరిగింది.



**వనం మనం ప్రతిజ్ఞ:** ఆకు పచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణాన్ని చేపడుతామని, పచ్చని చెట్లే ప్రగతికి సోపాన మార్గమని గుర్తించి ప్రకృతిలోని సమతుల్యత అవసరాన్ని గుర్తిస్తూ ప్రతి నీటి బొట్టును సద్వినియోగం పరుస్తానని, చెట్ల అవశ్యకత పట్ల అవగాహన పెంచుతానని వనాలను నరకనని, నరక నివ్వనని, విరి విరిగా మొక్కలు నాటుతానని, మన ఊరు, మనవాడ, ఇంట బయట, అన్నిచోట్ల మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటూ నవ్యాంధ్రప్రదేశ్ ను పచ్చని హారంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానుఅని, ప్రతిజ్ఞ చేస్తున్నానని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని వనం మనం కార్యక్రమం చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. కానీ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గంలోని అటవీ శాఖ అధికారులు అవినీతి వల్ల హద్దు మీరి అదుపు లేకుండా చెట్లు నరకడం పర్యావరణ సమతుల్యత విఘాతం కలుగుతుందని పర్యావరణ వేత్తలు సామాజికవేతలు ఆందోళన చెందుతున్నారు. చెట్లు నరికితే క్షామం మొక్కలు నాటితే క్షేమం, పర్యావరణ లోపం మానవునికి శాపం, కాసేపు ఆక్సిజన్ ఇచ్చే డాక్టర్ను దేవుడు అంటాము. జీవితాంతం ప్రాణవాయువును ఉచితంగా ఇచ్చే చెట్టును మాత్రం కాపాడుకోలేకపోతున్నాం. చెట్లు దేశ ప్రగతికి మెట్లు పకృతి సమతుల్యతను కాపాడుకుందాం జీవ వైవిధ్యాన్ని రక్షించుకుందాం, జన్మంత మోసే నేలతల్లి రుణం ఎన్ని జన్మలు ఎత్తిన తీర్చుకోలేము, ఒక చిన్న మొక్కను నాటి నేలమ్మ ఆయుషును కాపాడి కొంచెం అయినా రుణం తీర్చుకుందాము.

వృక్షో రక్షిత: రక్షిత:

# వారిది వ్యూహాత్మక వివేకం



**లేహ్:** పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా గత మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారత సాయుధ దళాల క్రమశిక్షణ, సంయమనంతో కూడిన ప్రవర్తనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మెచ్చుకున్నారు. ఆదివారం లేహ్(లడఖ్)లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ఆపరేషన్ సింధూర్' సమయంలో దళాలకు.. దాడులను మరింత తీవ్రతరం చేయగలిగే శక్తి ఉన్నప్పటికీ, వారు ఉద్రిక్తతలను పెంచకుండా, ఉగ్రవాద ముప్పును సమర్థవంతంగా తటస్థీకరిస్తూ, సంయమనాన్ని ఎంచుకున్నా రన్నారు. ఈ విధంగా వారు శౌర్యం, వ్యూహాత్మక వివేకం రెండింటినీ ప్రదర్శించారని సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ దళాలు, పౌర పరిపాలన, సరిహద్దు ప్రాంతాలలో.. ముఖ్యంగా లడఖ్‌లోని పౌరుల మధ్య అద్భుతమైన సమన్వయాన్ని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఇది భారతదేశ ఐక్యతను గుర్తు చేస్తుందన్నారు. ఇటువంటి సమయంలో స్థానిక సమాజాల మద్దతు కీలకమని, ఈ సమన్వయమే మనకు ప్రత్యేక గుర్తింపును ఇస్తుందన్నారు. ప్రభుత్వం, సాయుధ దళాలు, పౌరుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం ద్వారా సైన్యం ఈ బంధాన్ని కొనసాగించాలని ఆయన ఉద్ఘాటించారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి సరిహద్దు ప్రాంతాలలో మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు కూడా ఒక కారణమని రక్షణ మంత్రి తెలిపారు. కనెక్టివిటీ రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రియల్-టైమ్ నిఘా, ఉపగ్రహ మద్దతు, జాతీయ భద్రతకు వెన్నెముకగా ఉండే లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లు ఆపరేషన్ సింధూర్‌ను సక్సెస్ చేశాయన్నారు. లడఖ్‌తో సహా సరిహద్దు ప్రాంతాలలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేయడం అనేది సైనిక కార్యకలాపాలకు మాత్రమే కాకుండా, పౌర జీవితానికి, ఆర్థిక వృద్ధికి కూడా మద్దతునిస్తుందని అన్నారు. కాగా 2025-26 రెండవ త్రైమాసికంలో భారతదేశం 8.2 శాతం డీజీడీపీ వృద్ధిని సాధించడంలో మెరుగైన కమ్యూనికేషన్, మౌలిక సదుపాయాలు దోహదపడ్డాయని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గత ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిలో 26 మంది మృతిచెందారు. వీరిలో పర్యాటకులు అధికంగా ఉన్నారు. ఈ దాడి దేశంలో తీవ్ర కలకలం రేపింది. దీనికి ప్రతిస్పందనగా, భారత సాయుధ దళాలు మే 7న 'ఆపరేషన్ సిందూర్'ను ప్రారంభించాయి. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని పలు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి.

# విమానాల రద్దుపై డీజీసీఏ ఫైర్




ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ భారీ సంఖ్యలో విమానాలను రద్దు చేస్తున్న ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు నోటీసులు జారీ చేసిన ఒక రోజు వ్యవధిలోనే, తాజాగా ఆదివారం ఇండిగో అకౌంటబుల్ మేనేజర్‌కు కూడా షోకాజ్ నోటీసు ఇచ్చింది. విమాన సిబ్బంది పనివేళలు, విశ్రాంతి సమయాలను నియంత్రించే కొత్త ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనలను సజావుగా అమలు చేయడానికి సరైన ఏర్పాట్లు చేయడంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన నోటీసులో స్పష్టం చేసింది. ప్రణాళిక, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో తీవ్రమైన లోపాల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొంది. ఈ వైఫల్యం వల్ల ఇండిగో సంస్థ ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, 1937లోని రూల్ 42ఏతో పాటు సివిల్ ఏవియేషన్ రిక్వైర్‌మెంట్స్‌లోని పలు నిబంధనలను ఉల్లంఘించినట్లు డీజీసీఏ గుర్తించింది. విమానాలు రద్దయినప్పుడు ప్రయాణికులకు నిబంధనల ప్రకారం అవసరమైన సహాయం, సౌకర్యాలు కల్పించడంలో కూడా విఫలమైందని తెలిపింది. ఈ ఉల్లంఘనలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని అకౌంటబుల్ మేనేజర్‌ను డీజీసీఏ ఆదేశించింది. గడువులోగా స్పందించకపోతే అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మరోవైపు, తాము రోజుకు 1,500 విమానాలు నడుపుతున్నామని, 95 శాతం నెట్‌వర్క్‌ను పునరుద్ధరించామని ఇండిగో ప్రకటించింది. అయినప్పటికీ, ఆదివారం కూడా దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో విమానాలు రద్దవడంతో ప్రయాణికుల కష్టాలు కొనసాగుతున్నాయి.

**డిసెంబరు 10 నాటికి పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దుతాం: ఇండిగో**

ఇటీవల భారీ అంతరాయాలతో ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. తన కార్యకలాపాలను తిరిగి సాధారణ స్థితికి తీసుకొస్తోంది. తమ సేవల్లో స్థిరమైన, బలమైన మెరుగుదల కనిపిస్తోందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యకలాపాలను పునరుద్ధరించే పనుల్లో వేగం పెంచామని, పరిస్థితిని చక్కదిద్దుతున్నామని పేర్కొంది. శనివారం సుమారు 1,500 విమానాలు నడపగా, ఆదివారం ఆ సంఖ్యను 1,650కి పైగా పెంచినట్లు ఇండిగో వెల్లడించింది. కేవలం 30 శాతంగా ఉన్న విమానాల సమయపాలన ఒక్కరోజులోనే 75 శాతానికి మెరుగుపడిందని వివరించింది. గత రెండు రోజులుగా తమ నెట్‌వర్క్‌ను స్థిరీకరించేందుకు పలు కీలక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. విమానాల రద్దు సమాచారాన్ని ప్రయాణికులకు ముందుగానే అందిస్తున్నామని, దీనివల్ల వారి ఇబ్బందులు తగ్గుతున్నాయని పేర్కొంది. రిఫండ్‌లు, బ్యాగేజీ సంబంధిత ప్రక్రియలు కూడా పూర్తి సామర్థ్యంతో సజావుగా సాగుతున్నాయని స్పష్టం చేసింది. తొలుత అంచనా వేసిన దానికంటే ముందుగానే, అంటే డిసెంబర్ 10 నాటికే కార్యకలాపాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి వస్తాయని విశ్వాసం వ్యక్తం చేసింది. అయినప్పటికీ, ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయల్దేరే ముందు తమ వెబ్‌సైట్‌లో ఫ్లైట్ స్టేటస్‌ను సరిచూసుకోవాలని సూచించింది. గత కొన్ని రోజులుగా కలిగిన అసౌకర్యానికి మరోసారి క్షమాపణలు చెబుతూ.. ప్రయాణికుల సహనానికి, ఉద్యోగుల కృషికి కృతజ్ఞతలు తెలిపింది. పూర్తి సాధారణ స్థితికి వేగంగా చేరుకునేందుకు అధికారులతో కలిసి పనిచేస్తున్నామని ఇండిగో ప్రతినిధి వివరించారు.

# ట్రావెల్ కష్టాలకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక రైళ్లు




**న్యూఢిల్లీ:** ఇండిగో సంక్షోభం ఆరో రోజైన ఆదివారంనాడు కూడా కొనసాగుతుండటం, 650 విమానాలు రద్దుకావడంతో దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు పలు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. బాధిత ప్రయాణికులకు ఆదుకునేందుకు ఇండియన్ రైల్వే రంగంలోకి దిగింది. అత్యవసర చర్యలు చేపట్టింది. అత్యధికంగా డిమాండ్ ఉన్న రూట్లలో ప్రత్యేక రైళ్లను నడపనుంది. ప్రత్యేక రైళ్లు సాధ్యంకాని రూట్లలో ప్రస్తుతం ఉన్న రైళ్లకు అదనపు కోచ్‌లను చేర్చనుంది. ఇందులో భాగంగా సోమవారంనాడు పలు రూట్లలో ప్రత్యేక రైళ్ల సేవలను అందిస్తున్నట్టు ఈశాన్య సరిహద్దు రైల్వే (ఔఈఖీ) ప్రకటించింది.

**డిబ్రూగఢ్-న్యూఢిల్లీ ప్రత్యేక రైలు**

వివిధ రూట్లలో పలు క్లాసులకు అదనపు బోగీలను చేరుస్తున్నట్టు ఎన్ఎఫ్ఆర్ సీపీఆర్ఓ కపింజల్ కిషోర్ శర్మ తెలిపారు. ఇండిగో విమానాల రద్దు దృష్ట్యా ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. సోమవారంనాడు రెండు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని, ఒక రైలు డిబ్రూగఢ్ నుంచి న్యూఢిల్లీ వరకూ, మరో రైలు గౌహతి నుంచి హౌరా వరకూ వెళ్తుందని చెప్పారు. దీనికి అదనంగా ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు 18 వేర్వేరు రైళ్లను నడుపుతున్నామని చెప్పారు. వివిధ సెక్టార్లలో ఈ రైళ్లు నడుస్తాయని అన్నారు. ఈ ప్రత్యేక రైళ్ల గురించి మరింత సమాచారం కోసం సమీపంలోని రైల్వే స్టేషన్లను కానీ ఇండియన్ రైల్వే హెల్ప్‌లైన్ నంబర్ 139కు కానీ ఫోన్ చేయవచ్చు. ఏ ట్రైన్‌కు అదనపు బోగీలను చేర్చారనే సమాచారం కూడా తెలుసుకోవచ్చు.

**89 ప్రత్యేక రైళ్లు**

కాగా, రాబోయే మూడు రోజుల్లో అన్ని జోన్లలో 89 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు భారతీయ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పాట్నా, హౌరా తదితర ప్రధాన నగరాల్లోని రైళ్ల రద్దీ పరిస్థితిని విశ్లేషించిన రైల్వే మంత్రిత్వ శాఖ ఈ సత్వర చర్యలు తీసుకుంది. సెంట్రల్ రైల్వే 14, నార్తర్న్ రైల్వే 10 ప్రత్యేక రైళ్లను నడిపేందుకు ప్లాన్ చేసింది. పరిస్థితులను సమీక్షించి అవసరమైతే మరిన్ని రైళ్లను కూడా నడపనుంది. ఇతర జోన్‌లు కూడా తమ షెడ్యూల్‌తో పాటు ప్రత్యేక రైళ్లకు సంబంధించి నోటిఫికేషన్లు జారీచేశాయి.

## ఈ-పాన్ కార్డు పేరిట మోసాలు... ఫ్యాక్ట్ చెక్ ఇదిగో!




ఈ-పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోమంటూ వస్తున్న నకిలీ ఈ-మెయిల్స్ పట్ల పౌరులు అప్రమత్తంగా ఉండాలని ఆదాయ పన్ను శాఖ హెచ్చరించింది. ఇలాంటి మోసపూరిత మెయిల్స్‌ను నమ్మవద్దని, వాటికి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సహకారంతో ఆదివారం ఒక ఫ్యాక్ట్-చెక్ హెచ్చరికను జారీ చేసింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో పంపే ఈ-మెయిల్స్‌లో ఎప్పుడూ వ్యక్తిగత వివరాలు, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు లేదా క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతాల వంటి ఆర్థిక సమాచారాన్ని అడగబోమని ఐటీ శాఖ స్పష్టం చేసింది. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు పంపే "వ-ఖంఔ కార్డు డౌన్‌లోడ్‌కు దశలవారీ సూచనలు" అనే నమూనా ఈ-మెయిల్ స్క్రీన్‌షాట్‌ను కూడా పీఐబీ విడుదల చేసింది. అనుమానాస్పద ఈ-మెయిల్స్ వస్తే వాటిని తెరవొద్దని, వాటిలోని అటాచ్‌మెంట్లను క్లిక్ చేయవద్దని శాఖ సూచించింది. ఆ అటాచ్‌మెంట్లలో కంప్యూటర్‌ను పాడుచేసే ప్రమాదకరమైన మాల్‌వేర్ ఉండే అవకాశం ఉందని తెలిపింది. ఒకవేళ పొరపాటున లింక్‌పై క్లిక్ చేసినా, ఎలాంటి రహస్య సమాచారాన్ని నమోదు చేయవద్దని హెచ్చరించింది. అలాంటి ఫిషింగ్ ఈ-మెయిల్స్ వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారులను కోరింది. ఆదాయ పన్ను శాఖ పేరుతో మెయిల్ వస్తే, ఆ వివరాలను కు... ఇతర సంస్థల పేరుతో వస్తే ఫార్వార్డ్ చేయాలని తెలిపింది. ఫిర్యాదు చేసిన తర్వాత ఆ మెయిల్‌ను డిలీట్ చేయాలని సూచించింది. అలాగే, తమ కంప్యూటర్లలో యాంటీ-వైరస్, యాంటీ-స్పైవేర్ సాఫ్ట్‌వేర్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సలహా ఇచ్చింది.

## ఇండిగో సంక్షోభం..
## రూ.610 కోట్లమేర రీఫండ్ పూర్తి




**ఇంటర్నెట్ డెస్క్:** రద్దయిన, ఆలస్యమైన 'ఇండిగో' విమానాల టికెట్ల రీఫండ్‌కు సంబంధించి ఇప్పటివరకు రూ.610 కోట్ల మేర చెల్లింపులు జరిగినట్లు పౌర విమానయానశాఖ ప్రకటించింది. ప్రయాణికులకు సంబంధించి శనివారం నాటికి ఆ సంస్థ దేశవ్యాప్తంగా 3,000 లగేజీలను డెలివరీ చేసిందని వెల్లడించింది. విమానాల రద్దుతో ప్రభావితమైన ప్రయాణాలను రీషెడ్యూల్ చేసేందుకు ఎటువంటి అదనపు ఫీజులు వసూలు చేయొద్దని తెలిపింది. పరిస్థితులు వేగంగా సాధారణ స్థితికి చేరుకుంటున్నట్లు పేర్కొంది. టికెట్ల రీఫండ్ ప్రక్రియను ఆదివారం సాయంత్రం నాటికి పూర్తి చేయాలని, లగేజీని రెండు రోజుల్లో డెలివరీ అయ్యేలా చూడాలని కేంద్రం శనివారం ఇండిగోను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా చెల్లింపులు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఇండిగో ఇప్పటికే ప్రకటించింది. సంక్షోభం నుంచి బయటపడటంతో పాటు సర్వీసుల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకునేందుకు.. సీఈవో, బోర్డు సభ్యులు కలిసి క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. విమాన కార్యకలాపాల పునరుద్ధరణ విషయంలో దశలవారీగా పుంజుకుంటున్నట్లు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఆదివారం పరిస్థితి మరింత మెరుగుపడిందని, 1650 విమానాలు నడుపుతున్నట్లు వెల్లడించారు. సంస్థ 'ఆన్ టైమ్ పెర్ఫార్మెన్స్' నేడు 75 శాతంగా ఉండే అవకాశం ఉందని సిబ్బందికి పంపిన వీడియో సందేశంలో చెప్పారు. 138 విమానాశ్రయాల్లో 137 చోట్ల సేవలందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు వేగవంతమైన చర్యలు తీసుకున్నట్లు పౌరవిమానయానశాఖ సైతం స్పష్టం చేసింది.

## ఆ వార్తలన్నీ అబద్ధం..
## స్పేస్‌ఎక్స్ నిధుల సమీకరణపై ఎలాన్ మస్క్ క్లారిటీ



టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ తన అంతరిక్ష సంస్థపై వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల విలువతో నిధులు సమీకరిస్తోందని, అలాగే నాసా నుంచి సబ్సిడీలు పొందుతోందని వచ్చిన కథనాల్లో ఏమాత్రం నిజం లేదని ఆదివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో వరుస పోస్టులు చేశారు. స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల భారీ విలువతో సెకండరీ షేర్ల అమ్మకానికి సిద్ధమవుతోందని ఇటీవల 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ వార్తలపై మస్క్ స్పందిస్తూ, "స్పేస్‌ఎక్స్ 800 బిలియన్ డాలర్ల నిధులు సమీకరిస్తోందని మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇది నిజం కాదు. మా కంపెనీ చాలా ఏళ్లుగా లాభాల్లో ఉంది. ఉద్యోగులు, ఇన్వెస్టర్లకు నగదు లభ్యత కల్పించేందుకు ఏడాదికి రెండుసార్లు స్టాక్ బైబ్యాక్ చేస్తుంటాం" అని స్పష్టం చేశారు. నాసా సబ్సిడీల అంశాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. "వచ్చే ఏడాది మా ఆదాయంలో నాసా వాటా 5 శాతం కన్నా తక్కువే ఉంటుంది. మాకు నాసా సబ్సిడీలు ఇస్తోందని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. అత్యుత్తమ ఉత్పత్తిని, అతి తక్కువ ధరకు అందించడం వల్లే మేము నాసా కాంట్రాక్టులు గెలుచుకున్నాం. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే విషయంలో నాసా భద్రతా ప్రమాణాలను అందుకున్న ఏకైక సంస్థ ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ మాత్రమే" అని మస్క్ అన్నారు. స్టార్‌షిప్, స్టార్‌లింక్ ప్రాజెక్టులలో సాధిస్తున్న పురోగతి ఆధారంగానే కంపెనీ విలువ పెరుగుతుందని ఆయన తెలిపారు. కాగా, స్పేస్‌ఎక్స్ గత వారం కాలిఫోర్నియా నుంచి 28 స్టార్‌లింక్ శాటిలైట్లను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ ఏడాది ఫాల్కన్ 9 రాకెట్‌తో ఇది 156వ ప్రయోగం కావడం విశేషం.

## 32 ఏళ్ల తర్వాత.. షాంఘైలో
## కొత్త భవనంలోకి భారత కాన్సులేట్



చైనాలోని షాంఘైలో భారత కాన్సులేట్ కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఆ దేశంలో ప్రధాన వాణిజ్య కేంద్రం ప్రాంతంలోకి మారడం మూడు దశాబ్దాల్లో ఇదే తొలిసారి. చాంగ్‌నింగ్ జిల్లాలోని ప్రముఖ డానింగ్ సెంటర్‌లో ఉన్న అత్యాధునిక చాన్సరీ బల్డింగ్‌లో 1436 చ.మీ విస్తీర్ణంలో ఉన్న కాన్సులేట్ కేంద్రాన్ని చైనాలోని భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ అధికారులు, విదేశీ దౌత్యవేత్తలు, భారత ప్రతినిధులు సహా దాదాపు 400 మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. చైనా తూర్పు ప్రాంతంలో భారత్‌కు చెందిన అనేక వ్యాపార సంస్థలున్నాయి. ఇక్కడి వారికి ఈ షాంఘై కాన్సులేట్ సేవలందించనుంది. 1992 నుంచి షాంఘై ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్‌లో ఈ కార్యాలయం కొనసాగుతోంది. ప్రస్తుత కార్యాలయం పాతదానికంటే రెట్టింపు విస్తీర్ణంలో ఉందని అధికారులు వెల్లడించారు. భారత్ విదేశాంగశాఖ, స్థానిక అధికారులకు షాంఘైలోని భారత కాన్సులర్ జనరల్ ప్రతీక్ మథ్యూర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

బిజినెస్

## 'జన్ ధన్ ఖాతాల్లో రూ.2.75 లక్షల కోట్లు'



హైదరాబాద్: దేశవ్యాప్తంగా జన్ ధన్ ఖాతాల్లో రూ.2.75 లక్షల కోట్లు ఉన్నాయని ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం.నాగరాజు తెలిపారు. ఈ లెక్కన ఒక్కో ఖాతాలో సగటున రూ.4,815లు ఉన్నట్లు అవుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.3.67 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ద్వారా లబ్ధిదారులకు బదిలీ చేసినట్లు చెప్పారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

భారతదేశ ఆర్థిక సమ్మిళితత్వ ప్రయాణాన్ని నాగరాజు ఒక 'అద్భుతం'గా అభివర్ణించారు. 2014లో ప్రారంభించిన ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషించిందన్నారు. దీనివల్ల దాదాపు 57 కోట్ల మంది బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చారన్నారు. 78.2 శాతం జన్ ధన్ ఖాతాలు గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. అలాగే మొత్తం ఖాతాల్లో 50 శాతం మహిళలకు చెందినవని వెల్లడించారు

## దేశంలో ధరలు తగ్గుతాయ్..!




దేశంలో నిత్యావసరాలు, ఇతర వస్తువులు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయట. ఆహారంతో పాటు ఆహారేతర వస్తువులు, గృహోపకరణాలు, సేవల రంగాల్లో ధరలు గణనీయంగా తగ్గుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెపుతోంది. గత అక్టోబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ) కనిష్టంగా 0.25 శాతానికి పడిపోవడమే అందుకు ప్రధాన కారణం. ఆహార ధరల్లో భారీ తగ్గుదల, జీఎస్టీ రేట్లలో కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలు, ద్రవ్య విధానంలో ఆర్‌బీఐ తీసుకున్న చర్యలు మొదలైనవి ద్రవ్యోల్బణాన్ని తగ్గించాయి. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన 'హౌస్‌హోల్డ్ ఇన్‌ఫ్లుయేషన్ ఎక్స్‌పెక్టేషన్స్ సర్వే' కూడా ఇదే విషయాన్ని చెపుతోంది. నవంబర్ 1%-%10 వరకు 19 నగరాల్లో 6,061 కుటుంబాలపై చేసిన ఈ సర్వేలో భవిష్యత్తులో వినియోగదారులపై ధరల ఒత్తిడి మరింత తగ్గుతుందని స్పష్టం చేసింది. ప్రస్తుత ద్రవ్యోల్బణంపై కుటుంబాల మధ్యస్థ అంచనా సెప్టెంబర్‌తో పోలిస్తే 80 బేసిస్ పాయింట్లు తగ్గి 6.6 శాతానికి చేరింది. రాబోయే మూడు నెలలలో ధరలు పెరుగుతాయన్న భావన 7.6 శాతానికి, ఒక సంవత్సర అంచనా 8 శాతానికి పడిపోయింది. సర్వే సందర్భంగా భిన్న వయస్కులు, వివిధ ఆదాయ స్థాయి, వృత్తులకు సంబంధించిన వర్గాల్లో కూడా ధరలపై ఒత్తిడి తగ్గిన భావన స్పష్టంగా కనిపించిందని ఆర్‌బీఐ పేర్కొంది. ధరల పట్ల ఎక్కువ సున్నితంగా స్పందించే గృహిణులు, పింఛనుదారుల్లోనూ ఇదే ధోరణి కనిపించడం విశేషం. ఇది వినియోగదారుల విశ్వాసం పెరుగుతున్న సంకేతంగా ఆర్‌బీఐ పేర్కొంది.

# ఈ పత్రాలు ఉంటే...
# శాలరీ స్లిప్ లేకుండానే పర్సనల్ లోన్

వ్యక్తిగత రుణం తీసుకోవాలంటే బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు మొట్ట మొదటిగా అడిగేది మీరు ఏ ఉద్యోగం చేస్తున్నారు, మీ శాలరీ స్లిప్ ఉందా? అని. వచ్చే వేతనం ఆధారంగానే ఏ గ్యారంటీ లేకుండా లోన్ ఇస్తారు. అయితే వ్యాపారం చేసే వారు, అద్దె ఆదాయం ఉన్నవారు, స్వయం ఉపాధి పొందుతున్న వారికి ఎలాంటి శాలరీ స్లిప్ ఉండదు. అయినా వాళ్లు కూడా పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మరి అది ఎలా అనే ప్రశ్న మీకు వచ్చే ఉంటుంది. కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్లు సమర్పించి లోన్ ఈజీగా పొందవచ్చు. స్థిరమైన ఆదాయం ఉందని బ్యాంకులకు నమ్మకం కలిగించాలి. మంచి క్రెడిట్ స్కోరు ఉండాలి. గత 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్స్, రెగ్యులర్ క్రెడిట్స్ సహా బ్యాంక్ ఖాతాలో బ్యాలెన్స్ చూపించాలి. మీకు ప్రతి నెలా డబ్బు క్రమంగా పెద్ద మొత్తంలో వస్తుందని తెలియజేయాలి. గత రెండేళ్లకు సంబంధించిన ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్స్ చూపించాలి. ఐటీఆర్ ఫైల్ చేసేవారికి లోన్ త్వరగా అందుతుంది. ఒకవేళ ఫార్మ్ 16 ఉంటే ఇవ్వాలి. బిజినెస్ చేసే వారు జిఎస్‌టి రిటర్న్స్ చూపించాల్సి ఉంటుంది. రెంట్ ఇన్ కమ్, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌కమ్ పత్రాలు చూపించాలి. ఈ డాక్యుమెంట్లు ఇస్తే బ్యాంక్ స్థిరమైన ఆదాయం ఉందని నమ్ముతుంది. అయితే, డాక్యుమెంట్లతో పాటు క్రెడిట్ ప్రొఫైల్ బలంగా ఉందని చూపించాలి. క్రెడిట్ స్కోర్ 750కి పైగా ఎక్కువగా ఉన్నట్లయితే లోన్ ఈజీగా వస్తుంది. అలాగే డెట్ టు ఇన్‌కమ్




రేషియో తక్కువగా ఉండాలి. డిజిటల్ లోన్స్ ఇచ్చే కంపెనీలు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ప్రైవేట్ బ్యాంకులు ఈ రుణాలు ఇస్తుంటాయి. బ్యాంక్ స్టేట్‌మెంట్, క్రెడిట్ స్కోర్, క్యాష్ ఫ్లో చూసి రుణాలు ఇస్తాయి. లోన్ తీసుకునేముందు వడ్డీ రేటు, ఇఎంఐ టెన్యూర్ చెక్ చేసుకోవడం చాలా ముఖ్యం. అయితే పర్సనల్ లోన్‌లో 5 రిస్కులు ఉంటాయి. ఇందులో వడ్డీ ఎక్కువగా ఉంటుంది. నెలవారీ ఇఎంఐ మిస్ అయినట్లియితే క్రెడిట్ స్కోర్ భారీగా పడిపోతుంది. ముందుగానే లోన్ క్లోజ్ చేయాలంటే పెనాల్టీ పడుతుంది. దీన్ని ప్రీ-క్లోజర్ ఛార్జెస్ అని పిలుస్తారు. ఇఎంఐ లు మిస్ అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడుల వరద

**ముంబై :** గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నప్పటికీ పెట్టుబడిదారులు మాత్రం వెనుకంజ వేయడం లేదు. ప్రస్తుతం గోల్డ్ ఈటీఎఫ్ ఆస్తుల విలువ లక్ష కోట్ల రూపాయల మార్క్‌ను అధిగమించిందని జెరోధా ఫండ్ హౌజ్ తన నివేదికలో వెల్లడించింది. గోల్డ్ ఈటీఎఫ్‌లు పారదర్శకంగా ఉండటం, పన్ను సమర్థవంతమైన పెట్టుబడు లుగా ఉండటంతో ఎగబడి ఇన్వెస్ట్ చేస్తున్నారని పేర్కొంది. ఈ కీలక మైలురాయికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. అక్టోబర్ 2004 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు గోల్డ్ ఈటీఎఫ్‌ల ఏయూఎం రెండింతలు పెరిగినట్టు వెల్లడించింది. ఒక 2025లోనే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.27,500 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని తెలిపింది. గడిచిన ఐదేండ్లలో వచ్చి పెట్టుబడులు ఒక 2025లో ఇన్వెస్ట్ చేయడం విశేషం. రికార్డు స్థాయిలో పెట్టుబడులు పెట్టడం, ధరలు ఆకాశాన్ని అంటుతుండటం, ఈటీఎఫ్‌లపై నమ్మకం పెరగడంతో వంటి కారణాలతో పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుతున్నదని పేర్కొంది. ధరలు పెరగడంతోపాటు డిజిటల్ ఇన్వెస్ట్‌మెంట్లపై నమ్మకం పెరుగుతుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది.



### భారీగా పుంజుకున్న ఇన్వెస్టర్లు

భౌతిక బంగారంతో పోలిస్తే గోల్డ్ ఈటీఎఫ్‌లపై దీర్ఘకాల మూలధన లాభాలపై పన్ను 12.5 శాతంగా వసూ లు చేస్తుండటంతో కూడా పెట్టుబడులు పుంజుకోవడానికి ప్రధాన కారణమని తెలిపింది. దీంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులు పెట్టేవారు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నారు. అక్టోబర్ 2020లో 7.83 లక్షల మంది ఇన్వెస్ట్ చేయగా..అదే ఈ ఏడాది అక్టోబర్ నాటికి 95 లక్షలకు చేరుకున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు 83 టన్నుల గోల్డ్‌ను కలిగివున్నాయి. పసిడి ఈటీఎఫ్‌లతోపాటు వెండి ఈటీఎఫ్‌లకు ఇప్పుడిప్పుడే ఆదరణ పెరుగుతున్నది.

### 1.30 లక్షల దిగువకు పుత్తడి

బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి శనివారం కాస్త శాంతించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.540 తగ్గి రూ.1,30,150కి పడిపోయింది. అంతకుముందు ఇది రూ.1,30, 690గా ఉన్నది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.500 తగ్గి రూ.1,19,300గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.1,95,900 వద్ద స్థిరంగా ఉన్నది.

# గబ్బాలోనూ విజృంభించిన స్టార్క్..
# పింక్ బాల్ టెస్టులో చిత్తైన ఇంగ్లండ్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా చెలరేగి ఆడుతోంది. యాషెస్ సిరీస్‌లో మొదటిదైన పెర్త్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన ఆతిథ్య జట్టు పింక్ బాల్ టెస్టులోనూ విజయఢంకా మోగించింది. ఈసారి కూడా పర్యాటక జట్టును మిచెల్ స్టార్క్ (6-75, 77, 2-64) దెబ్బతీశాడు. తొలి ఇన్నింగ్స్‌లో అర్ధ శతకంతో ఆసీస్‌కు భారీ స్కోర్ అందించిన ఈ స్పీడ్‌స్టర్.. వికెట్ల వేటతో ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. స్వల్ప ఛేదనను 2 వికెట్లు కోల్పోయి ఛేదించిన ఆసీస్ సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. బ్యాటుతో బంతితో చెలరేగిన స్టార్క్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా గడ్డపై యాషెస్ సిరీస్ గెలవాలనే ఇంగ్లండ్ కల కల్లలయ్యేలా ఉంది. తొలి టెస్టులో చావుదెబ్బ తిన్న బెన్ స్టోక్స్ సేన.. గబ్బాలోనూ చేతులెత్తేసింది. మిచెట్ స్టార్క్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టగా.. మీడియం పేసర్ మైఖేల్ నెసర్ (5-42) తొలి ఐదు వికెట్ల ప్రదర్శనతో ఆసీస్ విజయంలో భాగమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో జో రూట్ (138 నాటౌట్) అజేయ శతకంతో ఆసీస్‌కు సవాల్ విసిరిన ఇంగ్లండ్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కుప్పకూలింది. నెసెర్, స్టార్క్ విజృంభణతో పర్యాటక జట్టు 241కే ఆలౌటయ్యింది. ఓపెనర్ జాక్ క్రాలే (44), కెప్టెన్ బెన్ స్టోక్స్(50) మాత్రమే రాణించారు. 65 పరుగుల స్వల్ప ఛేదనలో ట్రావిస్ హెడ్(22) ధనాధన్ ఆడగా.. కెప్టెన్ స్టీవ్ స్మిత్(23 నాటౌట్) సిక్సర్‌తో ఆసీస్‌ను గెలిపించాడు.




### రూట్ ఒక్కడే

పెర్త్‌లో మిచెల్ స్టార్క్ సూపర్ స్పెల్, ట్రావిస్ హెడ్ మెరుపు సెంచరీతో దారుణ ఓటమి చవిచూసిన ఇంగ్లండ్ గబ్బాలోనూ మ్యాచ్ అప్పగించేసింది. డే-నైట్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టులో జో రూట్(138 నాటౌట్) అజేయ శతకంతో పటిష్టంగా కనిపించిన ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా పైచేయి సాధించింది. ఇంగ్లిష్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఓపెనర్ వెథర్‌లాండ్(72), లబూసేన్(65), మిచెల్ స్టార్క్(77), స్టీవెన్ స్మిత్(61), అలెక్స్ క్యారీ(63)ల అర్ధ శతకాలతో ఆసీస్‌కు భారీ స్కోర్ అందించారు. 416కే ఎనిమిది వికెట్లు పడిన ఆతిథ్య జట్టు స్టార్క్ హాఫ్ సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగులకు ఆలౌటయ్యింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ చూస్తుండగానే కీలక వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు జాక్ క్రాలే(44), బెన్ డకెట్(15) శుభారంభమిచ్చారు. తొలి వికెట్‌కు 48 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని విడదీసిన బోలాండ్ వికెట్ల వేటకు తెరతీశాడు. కాసేపటికే ఓలీ పోప్(26)ను నేసర్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. ఆ తర్వాత బొలాండ్ (2-33), స్టార్క్(2-48) కట్టుదిట్టమైన బౌలింగ్‌తో రూట్(15), హ్యారీ బ్రూక్(15), జేమీ స్మిత్(4)లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ పేసర్ల జోరుతో 128కే ఆరు వికెట్లు పడిన జట్టును ఆదుకునేందుకు బెన్ స్టోక్స్(50 నాటౌట్), విల్ జాక్స్(41) ప్రయత్నించారు. మూడోరోజు ఆట ముగిసే సరికి 6 వికెట్లు కోల్పోయి 136 పరుగులు చేసిన ఇంగ్లండ్ నాలుగో రోజు అద్భుతం చేయలేకోయింది. స్టోక్స్ అర్ధ శతకంతో మెరిసినా.. మిగతావారి నుంచి సహకారం అందలేదు. దాంతో.. సిరీస్‌లో 2-0తో ఆసీస్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## ఒకే ఏడాదిలో వంద సిక్సర్లు..
## టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్..!



భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పొట్టి ఫార్మాట్‌లో చెలరేగి ఆడుతున్న అభి.. ఒకే ఏడాది అత్యధిక సిక్సర్లతో రికార్డు నెలకొల్పాడు. కోహ్లీ, రోహిత్ వంటి దిగ్గజ భారత క్రికెటర్లకు సాధ్యమవ్వని రికార్డును తన పేరిట రాసుకున్నాడీ చిచ్చరపిడుగు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకాశమే హద్దుగా ఆడుతున్న ఈ పంజాబీ లెఫ్ట్ హ్యాండర్ సర్వీసెస్‌పై 3 సిక్సర్లతో ఒకే ఏడాది వంద సిక్సర్ల ఫీట్ నమోదు చేశాడు.

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జెర్సీతో చితక్కొట్టిన అభిషేక్ శర్మ.. టీ20ల్లోనూ తన తడాఖా చూపిస్తున్నాడు. దొరికిన బంతిని దొరికినట్టే స్టాండ్స్‌లోకి పంపే అభి.. ఒక క్యాలండర్ ఇయర్‌లో వంద సిక్సర్లతో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది జింబాబ్వే, శ్రీలంకపై, ఆసియా కప్‌లో మోత మోగించిన ఈ హిట్టర్ .. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదరగొట్టి సెంచరీ కొట్టేశాడు. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 2022లో 68 సిక్సర్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 2023లో శివాలెత్తిపోయిన హిట్‌మ్యాన్ 67 సిక్సర్లతో మూడో ప్లేస్‌లో.. యువకెరటం యశస్వీ జైస్వాల్ నిరుడు 36 సిక్సర్లతో నాలుగో స్థానంలో నిలిచారు.

ఇటీవలే ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొట్టిన అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లోనే థౌజండ్‌వాలా క్లబ్‌లో చేరాడు. కేఎల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్యకుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్-5లో ఉన్నారు. అయితే.. బంతుల పరంగా చూస్తే అభిషేక్ శర్మదే అగ్రస్థానం. 528 బంతుల్లో అభిషేక్ టీ20ల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

స్పోర్ట్స్

## నితీష్ నిజంగా ఆల్‌రౌండరేనా?




నితీశ్ కుమార్ రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ నుండి మూడు ఫార్మాట్లలో టీమిండియాకు ప్రాతినిథ్యం వహించిన ఏకైక క్రికెటర్. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టెస్టు అరంగేట్రం చేసిన నితీశ్.. ఆస్ట్రేలియా గడ్డపై సత్తాచాటాడు. ప్రతిష్టాత్మక మెల్‌బోర్న్ మైదానంలో సెంచరీ చేసి ఆపై భారత జట్టులో రెగ్యూలర్ సభ్యునిగా మారాడు. గతేడాది టీ20, టెస్టుల్లో అరంగేట్రం చేసిన నితీశ్ రెడ్డి.. ఈ ఏడాది ఆస్ట్రేలియా టూర్‌లో వన్డేల్లో అరంగేట్రం చేశాడు. అయితే అద్భుతమైన ఆల్‌రౌండ్ స్కిల్స్ ఉన్న నితీశ్‌ను టీమ్ మెనెజ్‌మెంట్ మాత్రం సరిగ్గా ఉపయోగించుకోవడంలో విఫలమైంది.

### నితీశ్ రోల్ ఏంటి?

హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీరును చూస్తుంటే నితీశ్ నిజంగా ఆల్‌రౌండరేనా సందేహం వ్యక్తమవుతోంది. నితీశ్ ప్రధాన జట్టుకు ఎంపిక అవుతున్నప్పటికి తుది జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేకపోతున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడ్డ నితీశ్ తిరిగి స్వదేశంలో వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు అందుబాటులోకి వచ్చాడు. అయితే ఈ సిరీస్‌లో నితీశ్‌తో కనీసం పది ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేదు. ఆ తర్వాత సౌతాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికి ఈడెన్ గార్డెన్స్ టెస్టు ముందు అతడిని జట్టు నుంచి రిలీజ్ చేశారు. అయితే కోల్‌కతా టెస్టులో భారత్ ఘోర ఓటమి పాలవ్వడం, శుభ్‌మన్ గిల్ గాయపడడంతో అతడికి మళ్లీ పిలుపు నిచ్చారు. అయితే గౌహతి వేదికగా జరిగిన రెండో టెస్టు తుది జట్టులో నితీశ్‌కు చోటు దక్కింది. కానీ ఈ మ్యాచ్‌లో కూడా నితీశ్‌కు ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం లభించలేదు. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి కేవలం పది ఓవర్లు మాత్రమే నితీశ్ వేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150 ఓవర్లు పైగా బౌలింగ్ చేస్తే.. నితీశ్‌కు కేవలం 6 ఓవర్లు దక్కాయి. నితీశ్ తన మీడియం పేస్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలడు. ఇంతకుముందు ఆసీస్, ఇంగ్లండ్ టూర్‌లలో బంతితో కూడా నితీశ్ సత్తాచాటాడు. కానీ స్వదేశంలో టీమ్ మేనేజ్‌మెంట్ ఎందుకు బౌలింగ్ చేయించడం లేదో అర్థం కావడం లేదు. అదేవిధంగా ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లోనూ రెండు మ్యాచ్‌లు ఆడి కేవలం 5 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. దీంతో గంభీర్‌పై అశ్విన్, ఆకాష్ చోప్రా వంటి మాజీలు విమర్శలు వర్షం కురిపించారు. హార్దిక్ పాండ్యా స్థానంలో అతడిని జట్టులోకి తీసుకున్నప్పుడు ఎందుకు బౌలింగ్ చేయించడం లేదని అశ్విన్ ప్రశ్నించాడు.

### నితీశ్‌కు నో ఛాన్స్

సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు కూడా నితీశ్ ఎంపికయ్యాడు. కానీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడే అవకాశం రాలేదు. ప్రధాన ఆల్‌రౌండర్‌గా జట్టులోకి తీసుకుని అతడిని బెంచ్‌కే పరిమితం చేయడాన్ని చాలా మంది తప్పుబడుతున్నారు. అదేవిధంగా మొన్నటి వరకు టీ20ల్లో భాగంగా ఉన్న నితీశ్‌ను పాండ్యా రావడంతో జట్టు నుంచి తప్పించారు. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు ఎంపిక భారత జట్టులో ఈ ఆంధ్ర ఆల్‌రౌండర్‌కు చోటు దక్కలేదు. దీనిబట్టి నితీశ్ టీ20 ప్రపంచకప్ ప్రణాళికలలో లేనిట్లు తెలుస్తోంది.

# సూర్య కొత్త సినిమా.. స్టార్ నటుడి సతీమణికి ఛాన్స్



కోలీవుడ్ టాప్ హీరో సూర్య 47వ సినిమా ప్రారంభమైంది. మలయాళ దర్శకుడు జీతూ మాధవన్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా పూజా కార్యక్రమం ప్రారంభమైంది. అందుకు సంబంధించిన ఫోటోను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. జీతూ మాధవన్ ఇప్పటికే రోమాంచమ్, ఆవేశం చిత్రాలతో వరుస విజయాల్ని అందుకున్న విషయం తెలిసిందే. రేపటి నుంచే ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు సమాచారం. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ మూవీలో  క్యూట్ బ్యూటీ నజ్రియా ఫహద్ నటిస్తుంది. సూర్యకు జోడీగా వెండితెరపై ఆమె కనిపించనుంది. చాలారోజుల తర్వాత ఒక పాన్ ఇండియా సినిమాలో ఆమె భాగం కానుంది. ప్రముఖ నటుడు ఫహద్ ఫాసిల్‌కు నజ్రియా సతీమణి అనే విషయం తెలిసిందే. ఫహద్ ఫాసిల్, దర్శకుడు జీతూ మాధవన్ కాంబినేషన్‌లో వచ్చిన ఆవేశం సినిమా భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రేమలు, కొత్తలోక మూవీస్‌తో పాపులర్ అయిన  యంగ్ హీరో నస్లెన్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ సుశిన్ శ్యామ్ సంగీతం అందిచడం విశేషం. 'ఆవేశం' లాంటి ఒక మాస్ ఎనర్జిటిక్ మూవీ తర్వాత జిత్తు మాధవన్ తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. శక్తిమంతమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో సూర్య కనిపించనున్నారు.

# పదేళ్లలో ఏం మారలేదు.. ఆ ఒక్కటి తప్ప

## వితికా శేరు-వరుణ్ సందేశ్ స్పెషల్ పోస్ట్




టాలీవుడ్ ప్రముఖ జంటల్లో వితికా శేరు- వరుణ్ సందేశ్ ఒకరు. 'పడ్డానండి ప్రేమలో మరి' అనే చిత్రంలో మొదలైన వీరిద్దరి జర్నీ పెళ్లి పీటలవరకు చేరుకుంది. ఈ సినిమాతోనే ప్రేమలో పడిన ఈ జంట కుటుంబాల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆగస్టు 19, 2016న వీరిద్దరు ఏడడుగులు వేశారు. అయితే ఈ జంట పెళ్లి తర్వాత బిగ్‌బాస్ మూడో సీజన్‌లో కంటెస్టెంట్స్‌గా పాల్గొన్నారు. ఈ ఏడాది కొత్తింట్లో అడుగుపెట్టిన ఈ జంట సోషల్ మీడియాలో ఈ విషయాన్ని పంచుకున్నారు. తాజాగా ఈ జంట తమ ఎంగేజ్‌మెంట్ రోజులను గుర్తు చేసుకుంది. నిశ్చితార్థం జరిగి సరిగ్గా నేటికి పదేళ్లు పూర్తయిందని ఇన్‌స్టాలో పంచుకున్నారు. ఈ పదేళ్ల మా ప్రేమలో అప్పటికీ.. ఇప్పటికీ ఏం మార్పు రాలేదని.. కేవలం మా వయస్సు సంఖ్య మాత్రమే పెరిగిందని పోస్ట్ చేశారు. మాకెలాంటి తొందర, గడువులు లేవు.. ఇప్పుడిప్పుడే మేమిద్దరం జీవితం గురించి నేర్చుకుంటున్నామని తెలిపారు. దశల వారీగా జీవితాన్ని నిర్మించుకుంటున్నామని సోషల్ మీడియా వేదికగా వితికా శేరు- వరుణ్ సందేశ్ చేసిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన అభిమానులు మీరిద్దరు ఇలాగే నూరేళ్లు సంతోషంగా ఉండాలని శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా.. ఈ ఏడాది వరుణ్ సందేశ్‌కు ఆయన సతీమణి వితికా శేరు ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది.  వరుణ్ సందేశ్ పుట్టిన రోజున మరిచిపోలేని గిఫ్ట్‌ను ఇచ్చి ఆశ్చర్యానికి గురిచేసింది. భర్త వరుణ్ బర్త్‌డే సందర్భంగా కొత్త ఇంటిని బహుమతిగా ఇచ్చింది. ఈ విషయాన్ని వరుణ్ సందేశ్ స్వయంగా వెల్లడించారు. ఈ గుడ్ న్యూస్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేట్ చేసుకున్న ఫోటోలను షేర్ చేశారు.

## తరుణ్ భాస్కర్ కొత్త సినిమా.. 'ఓ శాంతి శాంతి శాంతి' టీజర్ వచ్చేది అప్పుడే




దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ యువ సంచలనం తరుణ్ భాస్కర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ శాంతి శాంతి శాంతి'. మలయాళంలో వచ్చిన జయ జయ జయ జయహే సినిమాకు రీమేక్‌గా రాబోతుంది ఈ చిత్రం. ఈ సినిమాకు ఏఆర్ సజీవ్ దర్శకత్వం వహిస్తుండగా సృజన్ యారబోలు, ఆదిత్య పిట్టే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను డిసెంబర్ 08న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కామెడీ కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోబోతుందని చిత్రబృందం తెలిపింది.



## మన శంకర వర ప్రసాద్ గారు టీం క్రేజీ అప్‌డేట్..

### ఇప్పుడేం షూట్ జరుగుతుందో తెలుసా?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ గెస్ట్ రోల్ పోషిస్తున్నాడు. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం హైదరాబాద్‌లో చిరంజీవిపై సోలో సాంగ్‌ను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఆట సందీప్ ఈ సాంగ్‌ను కొరియోగ్రఫీ చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం చిరంజీవి, వెంకటేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ షూట్‌ను పూర్తి చేశారు మేకర్స్. ఈ పాట సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని.. త్వరలోనే పూర్తి వివరాలపై క్లారిటీ వస్తుందని టాక్. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం) ఫేం బుల్లిరాజు) కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# నా దారి రహదారి అంటున్న నరసింహా.. తలైవా మళ్లీ వచ్చేస్తున్నాడు



ప్రతీ యాక్టర్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాలుండటం చూస్తూనే ఉంటాం. అయితే ఇండస్ట్రీని షేక్ చేసి ట్రెండ్ చేసిన సినిమాలు అరుదుగా వస్తుంటాయి. అలాంటి ఆణిముత్యాల్లో ఒకటి నరసింహ (%చీఖతీఖంఅఎష్ఖ%) .  తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం నరసింహ. కేఎస్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో శివాజీ గణేశన్, రమ్యకృష్ణ, సౌందర్య కీలకపాత్రల్లో నటించారు. 1999లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ ఇప్పటికీ ఎప్పటికీ ఆల్‌టైం ఫేవరేట్‌గా నిలుస్తుందని.. సినిమాలో వచ్చే డైలాగ్స్ చెప్పేస్తాయి. కాగా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి ఈ మ్యాజిక్‌ను చూడాలనుకునే వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. రజినీకాంత్ బర్త్ డే సదర్భంగా 2025 డిసెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నట్టు సౌందర్య రజినీకాంత్ ట్వీట్ చేసింది. అప్పట్లో ఈ చిత్రం 200కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా స్క్రీనింగ్ అయింది. మళ్లీ పాతికేళ్ల తర్వాత థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందని సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇంకేంటి మరి మరోసారి నరసింహను సిల్వర్ స్కీన్‌పై చూసేందుకు రెడీగా ఉండండి. 50 వసంతాలు.. వన్ అండ్ ఓన్లీ రజినీకాంత్.. తన చరిష్మా, మ్యానరిజం, హ్యూమానిటీతో, బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేశారు. ఆయన నటించిన ఐకానిక్ క్రియేషన్స్‌లో ఒకటి. సూపర్ స్టార్ స్వయంగా నటిస్తూ నిర్మించిన చిత్రం పడయప్ప 25 ఏండ్ల మళ్లీ మీ ముందుకు అంటూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com